
www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609
గురువారం
# వెలుతురు
రంగారెడ్డి। 04, ఏప్రిల్ 2024
తెలుగు దిన పత్రిక
సంపుటి: 5 సంచిక: 315, పేజీలు: 12, వెల: రూ.5/-

## మోడీ హయాంలో ప్రమాదంలో ప్రజాస్వామ్యం

- బిఆర్ఎస్ హయాంలోనే కరువు కాలం మొదలు
- బిఆర్ఎస్‌కు ఒక్కసీటూ రాదన్న మంత్రి ఉత్తమ్



**సూర్యాపేట,ఏప్రిల్3(వెలుతురు న్యూస్):** ప్రధాని మోదీ హయాంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని.. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. 75 ఏళ్ళ స్వాతంత్య్రం అనంతరం ఇలా జరగడం ఇదే ప్రథమమని అన్నారు. మరోసారి మోదీ అధికారంలోకి వస్తే దేశం ఇంకా ప్రమాదంలో పడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే ప్రజాస్వామ్యం బలపడుతుందని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎంలను జైలుకు పంపుతున్నారని, ప్రతిపక్షాలను మిగతా.. 2లో




## వయనాడ్‌లో రాహుల్ నామినేషన్

- తిరువనంతపురంలో నామినేషన్ వేసిన శశిథరూర్
- ప్రజాస్వామ్య పరిరిణలో కలసి రావాలని రాహుల్ పిలుపు
- వయనాడ్ సమస్యలపై పోరాడుతూనే ఉంటానని హామీ

**తిరువనంతపురం,ఏప్రిల్3 (వెలుతురు న్యూస్):** కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ నియోజకవర్గం నుంచి బుధవారంనాడు నామినేషన్ వేశారు. అలాగే తిరువనంతపురం నుంచి కాంగ్రెస్ ప్రస్తుత ఎంపి శశిథరూర్ కూడా నామినేషన్ వేశారు. ప్రస్తుతం వయనాడ్ ఎంపీగా ఉన్న రాహుల్ తిరిగి ఇదే నియోజవర్గం నుంచి ఎన్నికల బరిలోకి దిగారు. నామినేషన్ సందర్భంగా ఆయన సోదరి, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా హాజరయ్యారు. వయనాడ్ నుంచి సీపీఐ అభ్యర్థిగా అన్నే రాజా, బీజేపీ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.సురేంద్రన్ పోటీ చేస్తున్నారు. అంతకుముందు వయనడాలో రాహుల్ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ జరిగేంత వరకూ తాను, 'ఇండియా' కూటమి సభ్యులంతా అవిశ్రాంత పోరాటం సాగిస్తామని రాహుల్ ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు. భరతమాత వాణిని అణిచివేసే విద్వేష, అవినీతి, అన్యాయ శక్తులపై జరుపుతున్న పోరాటం ఈ ఎన్నికలని అన్నారు. నామినేషన్ వేయడానికి ముందు వయనాడ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం జరిపే పోరాటం ఈ ఎన్నికలని అన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై, రాజ్యాంగంపై దాడి జరుపుతున్న శక్తులెవరో ప్రజలందరికీ తెలుసునని బీజేపీపై విమర్శలు గుప్పించారు. హ్యూమన్-యానిమల్ కాన్‌ఫ్లిక్ట్‌తో సహా వయనాడ్ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వయనాడ్ సమస్యలను ఇప్పటికే దేశం, ప్రపంచం దృష్టికి తెచ్చానని అన్నారు. మెడికల్ కాలేజీకి సంబంధించి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని, సీఎంకు లేఖలు సైతం రాశానని చెప్పారు. అయితే, దురదృష్టవశాత్తూ ఆ సమస్య అక్కడ్నించి ముందుకు కదలలేదన్నారు. అటు ఢిల్లీ, ఇటు కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడితే అన్ని సమస్యలు తేలిగ్గా పరిష్కారమవుతాయని సూచించారు.

## వయనాడ్‌లో త్రిముఖ పోటీ

- రాహుల్‌కు గట్టి పోటీనిస్తున్న సిపిఐ, బిజెపి
- సిపి నుంచి అన్నీ రాజా..బిజెపి నుంచి సురేంద్రన్ పోటీ

**తిరువనంతపురం,ఏప్రిల్3 (వెలుతురు న్యూస్):** కేరళలోని వయనాడ్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్శిస్తోంది. ఇక్కడ రాహుల్ వరుసగా రెండోసారి పోటీ చేస్తుండగా, ఆయనపై కేరళ బిజెపి అధ్యక్షుడు కె. సురేంద్రన్ పోటీకి దిగారు. మరోవైపు సిపిఐ జాతీయ కార్యదర్శి రాజా భార్య అన్నీరాజా కూడా పోటీలో ఉన్నారు. దీంతో ముక్కోణపు పోటీ అనివార్యమయ్యింది. దేశమంతా కమ్యూనిస్టులు మిగతా.. 2లో

## టిక్కెట్ చిక్కుముడి విప్పేదెలా..!

- ఖమ్మం కాంగ్రెస్‌లో ఎంపీ టికెట్ ముసలం
- సీటు కోసం ముగ్గురు మంత్రుల పట్టు
- ఎటూ తేలని ఖమ్మం ఎంపి పంచాయితీ

**ఖమ్మం,ఏప్రిల్3(వెలుతురు న్యూస్):** ఖమ్మం కాంగ్రెస్‌లో ఎంపీ టికెట్ ముసలం పుట్టించింది. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు తమ కుటుంబసభ్యులకు టికెట్ ఇప్పించుకొనేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. దీంతో జిల్లాకు చెందిన ఇతర కాంగ్రెస్ నేతలు గుర్రుగా ఉన్నారు. ఎంపీ సీటు కూడా మంత్రుల కుటుంబాలకే ఇస్తే ఇక తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇలా ఖమ్మం లోక్‌సభ సీటుకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక విషయమై పీటముడి పడింది. ఇది తేలడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. పార్టీలో చేరే సమయంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఇచ్చిన హామీ మేరకు ఆయన సోదరుడికి టికెట్ ఇవ్వాలని కొందరు, ప్రభుత్వంలో ముఖ్య స్థానాల్లో ఉన్న వారి కుటుంబ సభ్యులకు కాకుండా వేరొకరికి అవకాశమివ్వాలని మరికొందరు ప్రతిపాదిస్తున్న నేపథ్యంలో ఈ సీటుపై నిర్ణయం తీసుకోవడానికి మరో ఐదారు రోజులు పట్టవచ్చని తెలుస్తోంది. సోమవారం జరిగిన కాంగ్రెస్ ఎన్నికల కమిటీ (సీఈసీ) సమావేశానికి రాహుల్ గాంధీ హాజరుకాకపోవడంతో ఆయనతో చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకోనున్నారు. కరీంనగర్, హైదరాబాద్ లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల విషయమై దాదాపు నిర్ణయానికి వచ్చినా.. ఖమ్మం అభ్యర్థి ఎంపిక ప్రభావం కరీంనగర్ అభ్యర్థిపై పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌కు పార్టీ జిల్లా అధ్యక్షుడు షమీర్ ఉల్లా పేరును ఖరారు చేసినట్లు సమాచారం. కరీంనగర్ స్థానానికి పలువురు పోటీ పడినా మొదటి నుంచీ రేసులో ఉన్న ప్రవీణ్‌రెడ్డి, వెలిచాల రాజేందర్‌రావుల పేర్లే తుది





పరిశీలనకు వచ్చినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ సీటును పొన్నం ప్రభాకర్‌కు ఇచ్చినప్పుడు ప్రవీణ్‌రెడ్డికి ఎంపీగా పోటీకి అవకాశం ఇస్తామని పార్టీ హామీ ఇచ్చింది. ఈ మేరకు ఆయన పేరునే ఖరారు చేసినా, ఖమ్మం అభ్యర్థి ఎవరో తేలిన తర్వాత సామాజిక సమీకరణాలను కూడా పరిగణనలోకి తీసుకొని కరీంనగర్ అభ్యర్థిని ఎంపిక చేస్తారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇతర పార్టీల నుంచి వచ్చినవారికి టికెట్లు ఇచ్చారని, ఇప్పుడు కూడా అదే జరిగితే తాము ఎప్పటికీ ఇలాగే మిగతా.. 2లో




## ఆర్గానిక్ పరిశ్రమలో చావు సైరన్

- ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమ ప్రమాదంపై సమీక్షించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...



**హైదరాబాద్,(వెలుతురు):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చందాపూర్ సమీపంలోని ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో చోటు చేసుకున్న ప్రమాదంపై ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సమీక్షించారు.
రియాక్టర్ పేలడంతో మంటలు చెలరేగినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. తక్షణమే సహాయక చర్యలు వేగవంతం చేసి, మంటలు అదుపులోకి తీసుకురావాలని అగ్నిమాపక శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందజేయాలని ముఖ్యమంత్రి జిల్లా అధికారులకు సూచించారు. ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు.

## రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు పక్కా చర్యలు

- ప్రశాంతంగా ఎన్నికలకు భారీగా ఏర్పాట్లు
- ఎన్నికల ప్రధానికారితో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్

**హైదరాబాద్,ఏప్రిల్3(వెలుతురు న్యూస్):** రాష్ట్రంలో శాంతియుతంగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణపై భారత ప్రధాన ఎన్నికల అధికారి



రాజీవ్ కుమార్, కేంద్ర ఎన్నికల కమిషనర్లు జ్ఞానేశ్వర్ కుమార్, డా. సుఖ్ బీర్ సింగ్ సంధు లతో కలసి అన్ని రాష్ట్రాల మిగతా.. 2లో



## తైవాన్‌లో భారీ భూకంపం

- రిక్టర్ స్కేలుపై 7.4గాఈ నమోదు
- నేలకొరిగిన పలు భవనాలు

**తైపీ,ఏప్రిల్3(వెలుతురు న్యూస్):** తైవాన్ సహా జపాన్ దక్షిణ ప్రాంతంలోని దీవులను భారీ భూకంపం అతలాకుతలం చేసింది. తైవాన్ కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 8 గంటల సమయంలో ఈ విపత్తు సంభవించింది. ఆ దేశ 'భూకంప పర్యవేక్షణ సంస్థ' ప్రకంపనల తీవ్రతను రిక్టర్ స్కేల్‌పై 7.2గా గుర్తించగా.. 'అమెరికా జియోలాజికల్ సర్వే మిగతా.. 2లో



## పేదల కోసం అంకితభావంతో పనిచేస్తా

ఎంపిగా గెలిపిస్తే ఢిల్లీలో మన వాణి వినిపిస్తా
బిఆర్ఎస్ నాగర్ కర్నూల్ అభ్యర్థి ఆర్ఎస్‌పి

**నాగర్‌కర్నూల్,ఏప్రిల్3(వెలుతురు న్యూస్):** ఎంపీగా అవకాశం కల్పిస్తే నాగర్‌కర్నూల్ వాణిని ఢిల్లీలో వినిపిస్తానని, పేద ప్రజల అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేసి చూపిస్తానని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మిగతా.. 2లో

## తక్షణమే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

- నోటీసులపై బ్యాంకులు ఒత్తిడి తెస్తున్నారు
- బ్యాంకర్లకు హామీ పత్రం రాసివ్వాలి
- సీఎం రేవంత్‌రెడ్డికి హరీష్‌రావు బహిరంగ లేఖ

**హైదరాబాద్, (వెలుతురు న్యూస్):** బ్యాంకుల నుంచి నోటీసులు, ఒత్తిళ్లు ఎదుర్కొంటున్న రైతులకు తక్షణం రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు బుధవారం సీఎం రేవంత్‌రెడ్డికి బహిరం గ లేఖ రాశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9 నాడే 2 లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తామని మీరు ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష రూపాయల రుణమాఫీ పొందిన రైతులు కూడా



మళ్లీ బ్యాంకులకు వెళ్లి రూ.2 లక్షల రుణాలు తీసుకోవాలని మీరే స్వయంగా పిలుపునిచ్చారు. మీ మాటను నమ్మి రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు బ్యాంకుల నుంచి పంట రుణాలు తీసుకున్నారు. ఇప్పుడు రుణమాఫీ మిగతా.. 2లో



## మంత్రి కొండా సురేఖకు కేటీఆర్ లీగల్ నోటీసులు

- ఎమ్మెల్యే యెన్నంతో పాటు మహేందర్‌రెడ్డి,
- పలు మీడియా సంస్థలు, యూట్యూబ్ చానళ్లకూ అందజేత
- తప్పుడు ప్రచారం చేస్తే ముఖ్యమంత్రి అయినా వదిలిపెట్టేది లేదు
- వారం రోజుల్లో క్షమాపణ చెప్పకుంటే పరువు నష్టం దావా
- న్యాయపరమైన చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడి

**హైదరాబాద్, (వెలుతురు న్యూస్):** తనకు సంబంధం లేని విషయాల్లో తన పేరును ప్రస్తావిస్తూ అవాస్తవాలతో కూడిన ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, కేకే మహేందర్ రెడ్డిలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం లీగల్ నోటీసులు పంపించా రు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఏ మాత్రం సంబంధం లేకపోయినా మిగతా.. 2లో



## ఫోన్ ట్యాపింగ్‌పై కాదు... వాటర్ ట్యాప్‌లపై దృష్టి పెట్టండి

- పార్టీ గేట్లు కాదు...ప్రాజెక్టు గేట్లు తెరిపించండి
- ఢల్లీకి సూట్‌కేసులపై ఉన్న శ్రద్ధ...జలవనరులపై లేదు!
- పల్లెల్లో గొంతెండుతుంటే బూతులే పనిగా పెట్టుకున్నారు
- హైదరాబాద్‌లో ట్యాంకర్ల మాటున దందాలు
- సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్, (వెలుతురు న్యూస్):** సీఎం రేవంత్‌రెడ్డీ...ఫోన్ ట్యాపింగ్‌పై దృష్టి పెట్టడం కాదు...వాటర్ ట్యాప్‌లపై దృష్టి పెట్టండి...పార్టీ గేట్లు కాదు, ప్రాజెక్ట్ గేట్లు తెరిపించండి అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ అంటే నీళ్లు, కాంగ్రెస్ అంటే కన్నీళ్లు అని 2023లో నవంబరులో స్పష్టంగా చెప్పాం. అదే వాస్తవమన్నారు. మిగతా.. 2లో

## మంత్రి కొండా సురేఖకు
# కేటీఆర్ లీగల్ నోటీసులు

మొదటిపేజీ తరువాయి..
పదే పదే తన పేరును కుట్రపూరితంగా ప్రస్తావిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. తన ప్రతిష్టకు భంగం కలిగించేలా మాట్లాడుతున్న వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ మేరకు వారికి లీగల్ నోటీసులు పంపించారు. వీరితో పాటు ఎలాంటి ఆధారాలు లేకుండా తన పేరును ప్రస్తావిస్తూ అసత్యాలు ప్రచారం చేసిన మరికొన్ని మీడియా సంస్థలకు, యూట్యూబ్ చానళ్లకు మరోసారి నోటీసులు పంపించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి అయినా సరే వదిలిపెట్టేదే లేదని తేల్చిచెప్పారు. తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై తమకు ఉన్న రక్షణలను ఉపయోగించుకుని చర్యలు తీసుకుంటామన్నారు. వారం రోజుల్లోగా మంత్రులు కొండా సురేఖ, యెన్నం శ్రీనివాసరెడ్డి, కేకే మహేందర్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేదంటే తదుపరి న్యాయపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## తక్షణమే రైతులకు రూ.2 లక్షల
# రుణమాఫీ చేయాలి

మొదటిపేజీ తరువాయి..
జరగలేదు. బ్యాంకులు మాత్రం రైతులకు నోటీసుల మీద నోటీసులు ఇస్తున్నాయి. ఉమ్మడి వరంగల్, ఉమ్మడి మెదక్ జిల్లాలో వందలాది మంది రైతులకు బ్యాంకు నోటీసులు అందాయి. తీసుకున్న అప్పుకు వడ్డీ మీద వడ్డీ పెరిగి రైతులపై పెను ఆర్థిక భారం పడుతుంది. బ్యాంకులు రైతులను డిఫాల్టర్ల జాబితాలోకి ఎక్కిస్తున్నాయి. సిబిల్ రేటింగ్ కూడా దారుణంగా పడిపోతోంది. రైతుల పిల్లలు చదువు కోసం విద్యారుణాలతో పాటు ఇతర రుణాలు పొందలేక పోతున్నారు. రుణమాఫీపై ప్రభు త్వం నేటివరకు అటు బ్యాంకర్లకు కానీ, ఇటు రైతులకు కానీ ఎలాంటి స్పష్టతా ఇవ్వలేదు. రుణాలు మేమే చెల్లిస్తామని, రైతులపై ఒత్తిడి తేవొద్దని బ్యాంకర్లను ప్రభుత్వం ఆదేశించ లేదు. రుణమాఫీ విషయంలో మీరు తక్షణం స్పందించాలని డిమాండ్ చేస్తున్నాను. 2 లక్షల వరకు రుణమాఫీని ఎప్పట్లోగా చేస్తారో స్పష్టమైన తేదీ ప్రకటించాలని రైతుల పక్షాన కోరుతున్నాను. రైతుల రుణాలను ప్రభుత్వమే చెల్లిస్తుందని బ్యాంకర్లకు హామీ పత్రం రాసివ్వాలని విన్నవించుకుంటున్నాను. రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు, పంట మద్దతు ధరపై రూ.500 బోనస్, ఎకరానికి 15 వేల చొప్పున పెట్టుబడి సాయం, పంట పొలాలకు నీళ్లు, 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ అందించాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

# తైవాన్‌లో భారీ భూకంపం

మొదటిపేజీ తరువాయి..
దీన్ని 7.4గా పేర్కొంది. తైవాన్‌లోని హువాలియెన్ పట్టణానికి నైరుతి దిశలో 18 కిలోమీటర్ల దూరం, 35 కి.మీ లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని తర్వాత 6.5 తీవ్రతతో మరో భూకంపం కూడా సంభవించినట్లు యూఎస్‌జీఎస్ వెల్లడించింది. భూకంపం వల్ల వచ్చిన సునామీ అలలు తైవాన్ తూర్పు తీరంలోని హువాలియెన్ పట్టణాన్ని తాకాయి. పెద్ద ఎత్తున భవనాలు ధ్వంసమయ్యాయి. ఒక ఐదంతస్తుల భవనం 45 డిగ్రీల కోణంలో ఒరిగిపోవడం చిత్రాల్లో కనిపిస్తోంది. రాజధాని తైపీలో అనేక భవనాల్లో పగుళ్లు వచ్చాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. జపాన్‌లోని కొన్ని దీవుల్లోనూ పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఒకినావా ద్వీప సమూహంలో మూడు మీటర్ల వరకు సునామీ అలలు ఎగిసిపడే ప్రమాదం ఉందని జపాన్ హెచ్చరించింది. భూకంపం సంభవించిన 15 నిమిషాలకు భారీ అల యొనగుని ద్వీపాన్ని తాకినట్లు తెలిపింది. మియాకో, యేయామా ద్వీపాలకు కూడా సునామీ ముప్పు పొంచి ఉందని వెల్లడించింది. 1999 తర్వాత తైవాన్‌ను ప్రభావితం చేసిన అతిపెద్ద భూకంపం ఇదేనని నిపుణులు చెబుతున్నారు.

## మోడీ హయాంలో ప్రమాదంలో ప్రజాస్వామ్యం

మొదటిపేజీ తరువాయి..
దర్యాప్తు సంస్థలతో ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అకౌంట్స్ ఫ్రీజ్ చేసి ఎన్నికల ప్రచార ప్రక్రియకు ఇబ్బంది కలిగిస్తున్నారన్నారు. ఇకపోతే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీలోనే లేదని... వాళ్లకు సున్నా సీట్లంటూ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ మిగలదన్నారు. వారు ఎంతగా అవినీతికి పాల్పడ్డారో నిత్యం చూస్తూనే ఉన్నామని అన్నారు. 13 -14 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఉనికికి ప్రమాదం వచ్చిందని గుర్తించిన నేతలు కావాలనే కాంగ్రెస్‌పై అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్దతు ధరకు కొనుగోలు చేయకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 24 గంటలు సప్లై , డిమాండ్ పెరిగినా విద్యుత్ కోతలు ఉండవన్నారు. కరువు బీఆర్ఎస్ హయాంలోనే మొదలైందన్నారు. జలాశయాల్లో నీళ్లు లేవని 2 జూలై 2023 నే గుర్తించారని.. పదేళ్ళలో మీరు చేయనివి తాము 100 రోజుల్లో చేశామన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై ఫోన్ టాపింగ్ అస్త్రం ఉపయోగించారని విమర్శించారు. ఫోన్ టాప్పింగ్ కి పాల్పడి డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# పేదల కోసం అంకితభావంతో పనిచేస్తా

మొదటిపేజీ తరువాయి..
అన్నారు. బుధవారం వనపర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, సీనియర్ నాయకుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇంతకుముందు ఇక్కడి నుంచి ఎన్నికైన ఎంపీలంతా పార్లమెంట్లో మౌనంగా ఉన్నారు. ఇలాంటి వ్యక్తుల వల్ల నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరికి నష్టం కలుగుతుందన్నారు మల్లురవి, పోతుగంటి భరత్ వల్ల ఎలాంటి ఉపయోగం లేదని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో పని చేయడం గర్వంగా ఉందన్నారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, వెయ్యి గురుకులాలను ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ప్రశ్నించారు. గురుకులాల ద్వారా లక్షలాది మంది పేద విద్యార్థులు ప్రపంచ స్థాయిలో చదువుకొని ఉద్యోగాలు చేస్తు న్నారని గుర్తు చేశారు. తెలంగాణ గురుకులాల గురించి అమెరికాలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలోనూ పాఠం ఉందంటే అది నాటి సీఎం కేసీఆర్ ప్రత్యేకత అన్నారు. అబద్ధపు ప్రచారాలను నమ్మవద్దు.. అప్రమత్తంగా ఉండి పార్లమెంట్ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేద్దామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇదిలావుంటే సమస్యలపైన, సమాజం పట్ల పట్టు ఉన్న వ్యక్తి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌నుగెలిపించాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కాంక్షిస్తూ వనపర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు.

ఐపీఎస్ అధికారిగా ప్రవీణ్ కుమార్ ప్రజల కోరిక మేరకు పనిచేసి శభాష్ అనిపించుకున్నారు. బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు శ్రమించాలన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ హామీలే ఇచ్చింది. నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన బండారం బయటపడుతుందన్నారు. కేవలం 100 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో అభాసు పాలయిందన్నారు. హామీల అమలు చేయలేక ఎన్నికల కోడ్ అంటూ మంత్రులు తప్పించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రెండు జాతీయ పార్టీలు ఉద్యమ నేత కేసీఆర్ పై దండెత్తుతున్నాయి. కేంద్రంలో అధికారం పేరు చెప్పి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ తప్పించు కునే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండండి, భవిష్యత్ మనదేనని
భరోసానిచ్చారు. పదేళ్లలో బీజేపీ పాలనలో రాష్ట్రానికి చేసింది శూన్యమన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మోసపోతాం. రూ.2 లక్షల రూపాయల రుణమాఫీ, రూ.4,000 పెన్షన్, తులం బంగారం ఇవ్వకపోయినా ప్రజలు అంగీకరించారు అంటారు. కాబట్టి, కాంగ్రెస్ పార్టీని ఓడగొట్టాలి. దీనిపైన ప్రతి గ్రామంలో చర్చ చేయాలన్నారు.

# కెటిఆర్ ఆలోచించి మాట్లాడాలి

**అవాకులు చవాకులు పేలితే సహించం**

**ఎవరి తాట తీస్తారో ముున్ముందు తెలుస్తుంది**

**తుక్కుగూడ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు**

హైదరాబాద్,ఏప్రిల్3(వెలుతురు న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏదైనా మాట్లాడే ముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించి మాట్లాడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం నాడు తుక్కుగూడలో కాంగ్రెస్ తలపెట్టిన భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్ తమ ప్రభుత్వంపై అవాకులు, చెవాకులు పెలితే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. కేటీఆర్ ఎవరి తాటా ఎవరు తీస్తారో ముందు ముందు తెలుస్తుందని... మాదాక అవసరం లేదని ప్రజలే మీ తాటతీస్తారని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ అంశం సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలిస్తున్నారని అన్నారు. తన ఫోన్‌తో పాటు తన సిబ్బంది, చివరకు డ్రైవర్ ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌ల వల్ల బీఆర్ఎస్ నేతలే రాజకీయ లబ్ది పొందారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తుక్కుగూడ రాజీవ్ గాంధీ సభా ప్రాంగణం నుంచి తెలంగాణ జనజాతర సభా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ ఈ సభలో పాల్గొంటారని చెప్పారు. ఈ సభలో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేస్తారని అన్నారు. జూన్ 6వ తేదీన రాహుల్ ప్రధానమంత్రిగా ప్రమాణం చేయబోతున్నారనడానికి ఈ సభ సాక్ష్యంగా నిలవాలని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు ఇవ్వని ఎన్నో హామీలు తెలంగాణలో అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇళ్లు ఇచ్చే కార్యక్రమం భద్రాచలంలో ప్రారంభించామన్నారు. తెలంగాణ పరిస్థితిపై శ్వేత పత్రం ద్వారా వివరాలు వెల్లడించా మన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో లక్ష కోట్లు అవినీతి చేశారని మండిపడ్డారు. సీఎంఆర్ఎఫ్‌లో కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ వచ్చింది.. కరువు వచ్చింది అంటున్నారని వర్షాలు పడనిది కేసీఆర్ హయాంలోనేనని అన్నారు. ఈ సారి 56శాతం వర్షపాతం తక్కువగా నమోదైంద న్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో తక్కువ వర్ష పాతం నమోదైందని మీ అధికార పత్రికనే వార్తలు రాసిందని గుర్తుచేశారు. తెలంగాణలో 16? రిజర్వాయర్లలో నీళ్లు అడుగంటాయన్నారు. గత ప్రభుత్వం ఉన్నప్పుడే అధికారులు తాగు, సాగు నీటి కరువు రాబోతుందని నివేదికలు ఇచ్చారని చెప్పారు. రూ. 45 వేల కోట్లు ఖర్చుచేసి కట్టిన మిషన్ భగీరథ ఇప్పుడు ఎందుకు గ్రామాలకి నీళ్లు ఇవ్వలేకపోతుందని ప్రశ్నించారు. కాళేశ్వరం లోపం వల్లే గోదావరి నీళ్లు కిందకు వదాల్లాల్సి వచ్చిందని చెప్పారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎండిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వని మీరు ఇప్పుడు ఎందుకు రైతులపై కపట ప్రేమ చూపుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో విచారణ చేయడానికి కేంద్రానికి అన్ని హక్కులు ఉన్నాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కేంద్రంలో బీజేపీ ఎందుకు దీనిపై యాక్షన్ తీసుకోట్లేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌లో మోదీ ప్రభుత్వం బీఆర్ఎస్ నేతలకు సహకారం చేసేలా ఉంద న్నారు. తమ మంత్రుల ప్రమేయం లేకుండా నిష్పక్షపాతంగా ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ జరుగుతుందన్నారు. ట్యాపింగ్ అంశంలో కేంద్రం ఎందుకు విచారణ చేయట్లేదని ప్రశ్నించారు. 3మెన్ కమిటీ నీటి కరువుపై బీఆర్ఎస్ హయాంలోనిదేనని ముందే చెప్పిందన్నారు. వర్షదేవుడిని వానలు పడనీయకుండా ఉండాలని తాము ఏమైనా పూజలు చేశామా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాత స్కీంలకి కలర్ వేసి బీఆర్ఎస్ వాడుకుందని శ్రీధర్ బాబు ఎద్దేవా చేశారు.

# ఫోన్ ట్యాపింగ్‌పై కాదు... వాటర్ ట్యాప్‌లపై దృష్టి పెట్టండి

మొదటిపేజీ తరువాయి..
పల్లెల్లో సాగునీరు, పట్టణాల్లో తాగునీరు లేక నేడు అలమటిస్తున్నారని, ప్రతి పట్టణంలో బిందెల తో ట్యాంకర్ల చుట్టూ తిరుగుతున్న పరిస్థితులు, ప్రజల గొంతు ఎండుతున్న దుస్థితి కనిపిస్తుందని...అదేమని అడిగితే సీఎం రేవంత్‌రెడ్డి బూతులు తిట్టడమే పనిగా పెట్టుకు న్నారన్నారు. ధన వనరులను ఢిల్లీకి తరలించడంలో ఉన్న శ్రద్ధ జలవనరులను తెలంగాణ కు తేవడంతో లేదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హైదరాబాద్‌లో ట్యాంకర్ల దందాలు మొదలయ్యాయని, ఇష్టం వచ్చినట్లుగా రేట్లు పెంచి నీళ్ల ట్యాంకర్లు పంపిణీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల ప్రజలు కష్టాలు పడు తున్నారని విమ ర్శించారు. బీఆర్ఎస్‌ను ఎలా ఓడగొట్టాలి. ఎలా బెదిరించాలి, ఢిల్లీకి డబ్బు సూట్ కేసులు ఎలా తరలించాలి అనే యావ తప్ప మంచి చేద్దామన్న ఆలోచన లేదన్నారు. కరువు వల్ల వచ్చిన కొరత కాదు...కాంగ్రెస్ సృష్టించిన కృత్రిమ కొరత ఇది అని ఎద్దేవాచేశారు.

**నిజాయితీ ఉంటే ఉచితంగా ట్యాంకర్లు ఇవ్వు**

కాంగ్రెస్‌కు హైదరాబాద్‌లో ఓటు వేయరు. అది అందరికీ తెలుసు. అందుకే హైదరాబాద్ లో ప్రజలపై కక్ష కట్టావా రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. నీళ్ల ట్యాంకర్ పంపుతున్న మమ్మల్ని మెచ్చుకోరా అంటున్నాడు...ఒక ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన మాటలా ఇవి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిగ్గు లేకుండా సీఎం మాట్లాడుతున్నాడు. బుక్ చేసిన వారానికి నీళ్ల ట్యాంకర్లు వస్తున్నాయని, నిజాయితీ ఉంటే ఉచితంగా నీళ్ల ట్యాంకర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**ఫోన్ ట్యాపింగ్‌లో దుష్ప్రచారం చేస్తున్నారు...ఎవరినీ వదిలిపెట్టం**

రాష్ట్రంలో 218 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ వివరాలు అన్ని రేవంత్ రెడ్డి కి పంపిస్తాం. ఫోన్ ట్యాపింగ్‌కు నాకు ఎలాంటి సంబంధం లేదు. ఎవరినో హీరోయిన్లను బెదిరించాను.

అనే ఓ మంత్రి మాట్లాడుతున్నారు. ట్యాపింగ్ వ్యవహారానికి నాకు ఎలాంటి సంబంధం లేదు. ఇలాగే ఆరోపణలు చేస్తే ఎవరిని వదిలిపెట్టము..నేను ఎవరికీ భయపడను తాట తీస్తామని కేటీఆర్ హెచ్చరించారు.
నేను భయపడను.

**కడియం శ్రీహరి, దానంపై కోర్టుకు వెళతాం**

ఒక పార్టీ గుర్తు మీద పోటీ చేసి గెలిచి మళ్లీ వేరే పార్టీలో పోటీ చేయటం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు స్పష్టంగా ఉందని, కచ్చితంగా కడియం శ్రీహరి, దానంపై కోర్టుకు వెళతామని కేటీఆర్ స్పష్టం చేశారు. స్టేషన్ ఘన్‌పూర్, ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక ఖాయమన్నారు. మందకృష్ణ మాదిగ ఇదే విషయం మాట్లాడారు. ఆయనకు నా అభినందనలు తెలుపుతున్నానని అన్నారు.

# టిక్కెట్ చిక్కుముడి విప్పేదెలా..!

మొదటిపేజీ తరువాయి..
ఉండాలా? అని పాత కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే పంథాను అనుసరించడం పార్టీకి మంచిది కాదని సూచిస్తున్నట్టు తెలిసింది. ఇవన్నీ పరిగణనలోకి తీసుకున్న కాంగ్రెస్ హైకమాండ్ కూడా ఈ ముగ్గురికి కాకుండా ఈసారి వేరే వ్యక్తికి ఇవ్వడమే సరైన నిర్ణయమని భావిస్తున్నట్లు సమాచారం. ఖమ్మం ఎంపీ అభ్యర్థిత్వంపై నేడో, రేపో, తుది నిర్ణయం తీసుకోనుంది. రాష్ట్రంలోనే చైతన్యవంతమైన ఓటర్లు ఉన్న ఖమ్మం జిల్లాలో ఎంపీ సీటు కోసం మహామహులు పోటీ పడుతున్నారు. తమ వారికి టికెట్ ఎలాగైనా ఇప్పించుకోవాలని జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ఈ సీటు విషయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన భార్య నందిని కోసం, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన సోదరుడు ప్రసాద్ రెడ్డి కోసం, మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన కుమారుడి కోసం పోటీపడుతున్నారు. అయితే.. తమకు అందిన అభ్యర్థుల జాబితాను పరిశీలించిన కాంగ్రెస్ అధిష్టానానికి.. ఖమ్మం అభ్యర్థి ఎంపిక కొంత ఇబ్బంది కరంగా మారినా.. అంతిమంగా సామాజిక సమీకరణల ఆధారంగా టిక్కెట్ కేటాయించాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ముగ్గురు మంత్రులలో ఏ ఒక్క కుటుంబానికి సీటు కేటాయించినా అంతర్గతంగా పార్టీ ప్రయోజనాలకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని భావించిన అధిష్టానం, ప్రత్యామ్నాయ అభ్యర్థుల పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. రాజకీయంగా ఇప్పటికే మంత్రి పదవులను అనుభవిస్తున్న వారి కుటుంబాలకు ఎంపీ టిక్కెట్ కేటాయించడం వల్ల సాధారణ ఓటర్లకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని ఏఐసీసీ పెద్దలు భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఎలాంటి విమర్శలకు తావు లేకుండా సామాజిక సమీకరణల ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఖమ్మం ఎంపీ అభ్యర్థి ఎంపిక విషయంలో ఇంతకాలం ఆలస్యం కావడానికి కూడా ఇదే కారణమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దాదాపు గత నాలుగు దశాబ్దాల కాలంగా ఖమ్మం ఎంపీ స్థానంతోపాటు ఆ పరిధిలో ఉన్న అసెంబ్లీ స్థానాలలో సైతం ఓసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కింది. అయితే.. ప్రాతినిధ్యం విషయంలో తమకు ఇంత వరకూ ఏ మాత్రం న్యాయం జరగలేదన్న తీవ్ర అసంతృప్తి బీసీల్లో నెలకొంది. ఈ నియోజకవర్గంలో మొత్తం 16 లక్షలకు పైగా ఓటర్లు ఉండగా.. అందులో దాదాపు 9 లక్షలు బీసీ ఓటర్లు న్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మం పార్లమెంట్ స్థానానికి దరఖాస్తు చేసుకున్న బీసీ అభ్యర్థుల పేర్లను అధిష్టానం క్షుణ్ణంగా పరిశీలించినట్టు తెలిసింది. అందులో యాదవ సామాజిక వర్గానికి చెందిన నాగ సీతారాములు పేరును పలువురు సీనియర్ నేతలు సూచించినట్టు సమాచారం. ఖమ్మం ఎంపీ నియోజకవర్గ పరిధిలో మూడున్నర లక్షలకుపైగా యాదవ ఓటర్లు ఉండడంతో పాటు ఆయన వివాదరహితుడని, పార్టీని అంటిపెట్టుకుని పని చేస్తున్నాడని, అతనిపై అధిష్టానం సానుకూలంగా ఉన్నట్టు తెలుస్తోంది. రేపు జరగనున్న సీఈసీ సమావేశంలో అతని అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయనున్నట్లు ఏఐసీసీ వర్గాల ద్వారా తెలిసింది. ఖమ్మం లోక్‌సభ సీటుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి నందిని, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు యుగంధర్‌తో పాటు పారిశ్రామికవేత్త రాజేంద్రప్రసాద్ తదితరులు పోటీపడ్డారు. ప్రభుత్వంలోని ముఖ్యుల కుటుంబ సభ్యులను మినహాయిస్తే బాగుంటుందనే చర్చ నేపథ్యంలో మాజీ ఎంపీ సురేందర్‌రెడ్డి కుమారుడు రఘురామిరెడ్డి పేరు తెరపైకి వచ్చింది. మొదటి నుంచీ కాంగ్రెస్‌లో ఉండి రాజకీయంగా గుర్తింపు పొందిన కుటుంబం కావడంతో ఈయన పేరును ప్రతిపాదిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు రాష్ట్రంలోని ముఖ్యనేత కూడా సానుకూలత వ్యక్తం చేసినట్లు సమాచారం. పొంగులేటికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ గురించి సోమవారం నాటి సీఈసీ సమావేశంలో కమిటీ ఛైర్మన్ హరీష్ చౌధరి ప్రస్తావించినట్లు తెలుస్తోంది. పొంగులేటి పార్టీలో చేరే సమయంలో హామీ ఇచ్చిన మేరకు సీట్లు ఇవ్వలేకపోయామని, ఆయన రావడం వల్లే మరికొందరు కూడా పార్టీలో చేరారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది. నందిని, ప్రసాదరెడ్డిల అభ్యర్థిత్వాల విషయమై కూలంకషంగా చర్చించినా.. రాహుల్‌గాంధీతో చర్చించిన తర్వాత ఖరారు చేయాలని నిర్ణయించారు. ముఖ్యనేతల కుటుంబ సభ్యులకు కాకుండా వేరే వారికి ఇవ్వాలనుకుంటే రఘురామిరెడ్డి పేరే ప్రధానంగా ఉండే అవకాశం ఉందని, మరో సామాజికవర్గానికి సీటు కేటాయించే అవకాశమూ లేకపోలేదని పార్టీ సీనియర్ నాయకుడొకరు తెలిపారు. కరీంనగర్ లోక్‌సభకు ప్రవీణ్‌రెడ్డి పేరును దాదాపు ఖరారు చేసినా ఖమ్మం పీటముడి వీడే వరకు ప్రకటించే అవకాశం లేదని తెలిసింది. ఖమ్మంలో ప్రసాద్‌రెడ్డి లేదా రఘురామిరెడ్డికి ఇస్తే కరీంనగర్ అభ్యర్థి ఎంపికపై మళ్లీ చర్చ జరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ అభ్యర్థిని కూడా ఆ రెండు స్థానాలతో పాటే ప్రకటించ వచ్చని భావిస్తున్నారు. ఈ నెల ఆరున తుక్కుగూడ బహిరంగసభలో పాల్గొనడానికి రాహుల్ గాంధీ రానున్నందున ఆ రోజు ఖమ్మం అభ్యర్థిత్వంపై ఆయనతో చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# వయనాడ్‌లో త్రిముఖ పోటీ

మొదటిపేజీ తరువాయి..
ఇండియా కూటమిలో ఉన్నా..ఇక్కడ మాత్రం కాంగ్రెస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో అమేథీకి బీటలువారిన తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్మించుకుంటున్న కొత్త కోట వాయనాడ్. గత సార్వత్రిక ఎన్నికల్లో అమేథీలో ఆయన కేంద్రమంత్రి స్మృతి ఇరానీ చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే వయనాడ్‌లో మాత్రం 4.31 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందిన ఈ నియోజకవర్గం నుంచే ఈసారి మళ్లీ పోటీ చేస్తున్నారు. రెండవ విడతలో భాగంగా ఏప్రిల్ 26న పోలింగ్ జరగనున్న ఈ స్థానం కోసం బుధవారం 3వ తేదీన నామినేషన్ దాఖలు చేశారు. దశాబ్దాలుగా పార్టీకి కంచుకోటగా నిలిచిన అమేథీని వదులుకుని మరీ ఈ ఒక్క చోట నుంచే పోటీ చేస్తుండడంతో రాజకీయ ప్రత్యర్థులు సైతం ఈ సీటుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. వాయనాడ్‌ను కూడా మరో అమేథీలా మార్చి రాహుల్‌గాంధీ విజయావకాశాలను దెబ్బతీయాలని చూస్తున్నారు. పైగా దేశమంతటా మిత్రపక్షంగా ఉన్న కమ్యూనిస్టులు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బద్ద విరోధులుగా ఉన్నారు. ఇప్పుడు కొత్తగా భారతీయ జనతా పార్టీ సైతం గట్టి పోటీ ఇచ్చేందుకు పావులు కదుపుతోంది. దీంతో ఈసారి గెలుపు సునాయాసం కాదని, గెలవాలంటే కష్టపడాల్సిందేనని వాయనాడ్ సంకేతాలు పంపుతోంది. అమేథీలో పరిస్థితులు ప్రతికూలంగా మారుతున్నాయని ముందే గ్రహించారో.. లేక తన పోటీ కారణంగా కేరళలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు అవకాశాలు మరింత పెంచవచ్చని భావించారో తెలియదు కానీ రాహుల్ గాంధీ
2019లో వాయనాడ్ నుంచి బరిలోకి దిగారు. కేరళలో ఎన్నో సీట్లు ఉండగా ఈ స్థానాన్నే ఎంచుకోడానికి కారణాల్లో కాంగ్రెస్ గెలుపొందుతూ రావడం ఒకటి. 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో వాయనాడ్ కొత్తగా ఏర్పడింది. అప్పటి నుంచి జరిగిన ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందింది. 2009లో ఎంఐ శ్రీనివాస్ తన సమీప ప్రత్యర్థి సీపీఐ నేత ఎం. రహమతుల్లాపై భారీ మెజారిటీతో గెలుపొందారు. అప్పుడు ఇద్దరి మధ్య వ్యత్యాసం 1.53 లక్షలు.. 2014కు వచ్చేసరికి అది కేవలం 20 వేల మెజారిటీకి పడిపోయింది. అప్పుడు కూడా సమీప ప్రత్యర్థి సీపీఐ అయినప్పటికీ.. అభ్యర్థిగా సత్యన్ మోకేరి ఉన్నారు. 2019లో రాహుల్ గాంధీ పోటీ చేయడంతో కాంగ్రెస్ మళ్లీ ఒక్కసారిగా పుంజుకుంది. రాహుల్ గాంధీ 64.94శాతం ఓట్లు సాధించగా తన సమీప ప్రత్యర్థి సీపీఐ నేత పీపీ సునీర్ కేవలం 25.24శాతం ఓట్లకే పరిమితం కావాల్సి వచ్చింది. అంటే దాదాపు 40శాతం ఓట్ల వ్యత్యాసంతో రాహుల్ గాంధీ గెలుపొందారు.
ఇప్పుడు పరిస్థితులు మారాయి. ప్రతి ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇస్తున్నది కమ్యూనిస్టులే. లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ పేరుతో కమ్యూనిస్టుల సారథ్యంలోని కూటమి తరపున సీపీఐ పోటీ పడుతూ వచ్చింది. ప్రతిసారీ అభ్యర్థిని మార్చుతూ వచ్చిన సీపీఐ ఈసారి ఏకంగా ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా సతీమణి 'అన్నీరాజా'ను బరిలోకి దించింది. దేశమంతటా విపక్ష కూటమిలో భాగంగా పొత్తులున్నా.. కేరళలో మాత్రం కాంగ్రెస్, కమ్యూనిస్టులు తలపడుతున్నారు. రాష్ట్రస్థాయిలో ఈ రెండు పార్టీల మధ్య వైరం కూడా ఉంది. పైగా జాతీయ ప్రధాన కార్యదర్శి సతీమణి కాబట్టి సీపీఐ కార్యకర్తలు కూడా మరింత కష్టపడి పనిచేస్తున్నారు. కాంగ్రెస్ వరుసగా గెలుపొందుతూ రావడం, కాంగ్రెస్ అగ్రనేతగా ఉన్న రాహుల్ గాంధీయే సిట్టింగ్ ఎంపీగా ఉండడం ఆ పార్టీకి అనుకూలాంశాలు అయినప్పటికీ.. సీపీఐ ఎత్తుగడ కచ్చితంగా రాహుల్ గాంధీకి ప్రతికూలంగానే మారుతుంది. రాహుల్‌ను అన్నీరాజా ఓడించగలరా లేదా అన్నది ఇప్పుడే చెప్పలేకపోయినా.. గట్టి పోటీని ఎదుర్కోక తప్పదన్న సంకేతాలు ఉన్నాయి.
గత ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 303 సీట్లు సాధించినప్పటికీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయిన రాష్ట్రాల్లో కేరళ ఒకటి. ఈసారి ఎలాగైనా ఖాతా తెరవాల్సిందేనన్న పట్టుదలతో ఆ పార్టీ నాయకత్వం, శ్రేణులు కేరళ అంతటా పనిచేస్తున్నాయి. ఆ క్రమంలో వాయనాడ్ స్థానాన్ని సైతం భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకం గా తీసుకుంది. గాంధీ కుటుంబాన్ని ఓడించడం అసాధ్యం అనుకున్న అమేథీలోనే రాహుల్ గాంధీని ఓడించిన ఘనతను సొంతం చేసుకున్న ఆ పార్టీ.. రాహుల్‌ను ఢీకొట్టేందుకు తమ కేరళ అధ్యక్షుడు కే. సురేంద్రన్‌ను ప్రయోగిస్తోంది. వాయనాడ్ నుంచి సురేంద్రన్‌ను బరిలోకి దించింది. ఈసారి బీజేపీ రాష్ట్రాధ్యక్షుడే బరిలో ఉన్నందున పార్టీ నేతలు కూడా మరింత ఉత్సాహంతో పనిచేస్తున్నారు. వీటన్నింటికీ తోడు కాషాయదళ అగ్రనాయకత్వం రాహుల్‌పై స్మృతి అస్త్రాన్ని కూడా ప్రయోగిస్తున్నారు. అమేథీలో రాహుల్‌ను మట్టికరిపించిన ఘనత సొంతం చేసుకున్న కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని వాయనాడ్‌లో ప్రచారాస్త్రంగా సంధిస్తున్నారు. ఈసారి కూడా తనకే గెలుపు అన్న నమ్మకాన్ని రాహుల్ గాంధీకే కల్పించగలిగారు.
అందుకే ఆయన అమేథీ నుంచి తప్పుకుని కేవలం వాయనాడ్‌కు పరిమితమయ్యారు. అమేథీ అనుభవాలతో వాయనాడ్‌లో ప్రజలకు దగ్గరయ్యేందుకు అటు రాష్ట్ర శాఖతో పాటు జాతీయ నాయకత్వం కూడా ప్రత్యేక దృష్టి పెట్టింది. అందులో భాగంగానే రాహుల్ గాంధీపై పదునైన విమర్శలతో స్మృతి ఇరానీని రంగంలోకి దింపింది. అలాగే బిజెపి శ్రేణులు ఇక్కడే ఎక్కువగా దృష్టి సారించారు. దీంతో వయనాడ్ ప్రత్యేకతను సంతరించుకుంది.

# రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు పక్కా చర్యలు

మొదటిపేజీ తరువాయి..
ప్రధాన కార్యదర్శులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, డీజీపీ రవీ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్రంలో శాంతియుతంగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వివరించారు. రాష్ట్రంలో మొత్తం మీద శాంతి భద్రతల పరిస్థితి పూర్తిగా అదుపులో ఉంది ప్రశాంతంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద జిల్లాలైన భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి, ములుగు జిల్లాలపై, పొరుగు రాష్ట్రమైన ఛత్తీస్ గఢ్ తో సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు, తెలంగాణా కు 860 కిలోమీటర్ల నాలుగు రాష్ట్రాల సరిహద్దు ఉందని, 154 చెక్ పోస్టులు తెరిచామని తెలిపారు. పోలీసు, ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్, రవాణా శాఖలు సరిహద్దు రాష్ట్రాలతో కోఆర్డినేషన్ సమావేశాలను నిర్వహించాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు రూ. 69 .66 కోట్లను స్వాధీన పర్చుకున్నామని, వీటిలో రూ. 27 .38 నగదు, 10 కోట్ల విలువైన మద్యం, రూ. 16 .14 విలువైన డ్రగ్స్, నార్కోటిక్స్ స్వాధీన పర్చుకోగా, రూ. 7 .49 కోట్ల విలువైన మెటల్స్ స్వాధీన పర్చుకున్నామని వివరించారు. రాష్ట్రానికి 60 కంపెనీల కేంద్ర పారా మిలటరీ బలగాలు వచ్చాయని, మరో 100 కంపెనీల బలగాలు త్వరలోనే రానున్నాయని వివరించారు.
మార్చి 16 వతేదీ నుండి ఇప్పటి వరకు 6022 మందిని బైండ్ ఓవర్ చేశామని తెలియచేసారు.




తూప్రాన్ పట్టణ ప్రజలకు గొప్ప సదవకాశం

# పన్ను చెల్లించండి - రాయితీ పొందండి
# పట్టణాభివృద్ధి సహకరించండి

**తూప్రాన్ వెలుతురు ఏప్రిల్, 03:**
తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు గొప్ప సదవకాశం కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఖాజా మోహిజొద్దీన్ మీడియా సమావేశంలో తెలిపారు. 2024 – 25 ఆర్థిక సంవత్సరం నకు అస్థి పన్ను, (ప్రాపర్టీ టాక్స్), ఇంటి పన్ను, చెల్లించే మొత్తం నుంచి 5% ఐదు శాతం మినహాయింపు రాయితీ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి అవకాశం ఏప్రిల్ 30వ తేదీ లోపు చెల్లించి ఐదు శాతం పన్ను రాయితీ పొందవచ్చని సూచించారు. అదే విధంగా ఇంటి పన్ను తోపాటు నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ పీజులు, అడ్వర్టైజ్ మెంట్ ఫీజులు మున్సిపల్ ఆఫీస్ లోని బిల్ కలెక్టర్, లేదా కౌంటర్ లో లేదా సి.డి.ఎం.ఎ వెబ్ సైట్ లో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రఘువరన్, అర్.ఐ రమేష్, దుర్గయ్య, ప్రశాంత్, మమత, వార్డు బాయ్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు .

# బి.ఎస్.పి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా శశికాంత్ గిర్కల

**జహీరాబాద్, 03 ఏప్రిల్, వెలుతురు:**
బహుజన్ సమాజ్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా బంగ్లా మీర్జాపూర్ గ్రామానికి చెందిన నవ యువ నాయకులు శశికాంత్ గిర్కలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మంద ప్రభాకర్ నియమించారు. ఈ సందర్భంగా శశికాంత్ గిర్కల మాట్లాడుతూ, త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ మరియు మెదక్ పార్లమెంట్ అభ్యర్తుల గెలుపునకు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి కలిసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు. నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ స్థాయిలో పూర్తిగా కమిటీలు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.




తన పైన నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సెంట్రల్ కోఆర్డినేటర్ మంతపురం బాలన్నా, రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ గొల్ల గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. బిఎస్పి జిల్లా అధ్యక్షులగా నియమితులైన శశికాంత్ గిర్కలను జిల్లాలోని ముఖ్య నాయకులు అందరు అభినందించారు.

# పంట నష్టపరిహారంపై బహిరంగ చర్చకు సిద్ధమా?

**కేసీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారు**

**రాజకీయ లబ్ధి కోసమే మొసలి కన్నీరు**

**ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ భూస్థాపితం ఖాయం**

**మంత్రి జూపల్లి కృష్ణారావు ధ్వజం**

**నాగర్‌కర్నూలు, (వెలుతురు న్యూస్):**
నవ్వితే నాకేటి అన్నట్లు కేసీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. నాగర్‌కర్నూలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. కేసీఆర్ కుటుంబం వేల కోట్లు దోచుకుందని విమర్శిం చారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు పదేళ్లలో ఏనాడూ రైతుల దగ్గరకు వెళ్లలేదని, ఎన్నికల్లో రాజకీయ లబ్ధిపొందేందుకు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ సీయంగా ఉన్నప్పుడు పంటల



బీమా పథకం అమలు చేయలేదు... పంటనష్టం ఇవ్వలేదు... ఇన్‌పుట్ సబ్సిడీ లేదు...ఇలా రైతులను ఆధోగతి పాలు చేసింది కేసీఆరేనని ఎద్దేవా చేశారు. ఇవాళ రూ.25 వేల పంట నష్టం ఇవ్వాలని ఏ ముఖం పెట్టుకుని అడుగుతున్నారని ప్రశ్నించారు.

2023లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాత్రమే కొంత మేర నష్టపరిహారం చెల్లించారని, అంతకుముందెప్పుడూ పరిహారం చెల్లించిన దాఖలాలు లేవన్నారు. దీనిపై కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కృష్ణా జలాలను ఏపీ తరలించుకుపోతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని, బీఆర్ఎస్ పాలనలో కృష్ణా పరివాహక ప్రాంతంలో రెండో పంటకు నీళ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. గోదావరి జలాలను సముద్రం పాలు చేశారని, అందుకే ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో మీకు బుద్ది చెప్పారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో సేమ్ సీన్ రిపీట్ కాబోతుందని, ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ భూస్థాపితం కావడం ఖాయమని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా ఈ ప్రాంత ఓట్లు అడిగే నైతిక హక్కు ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని రెండు పార్లమెంట్ నియోజకవర్గాల్లో భారీ మెజార్టీతో గెలవబోతున్నామని, తెలంగాణలోనూ అత్యధిక స్థానాలను కైవసం చేసుకోబోతున్నామని అన్నారు.

సీయం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. 100 రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేశామని, గతంలో కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని హితవు పలికారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజేష్‌రెడ్డి, మేఘారెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తెలంగాణ సాధనకై
# మరో పోరుకు బీసీలు సిద్ధం కావాలి

**ట్యాంక్ బండ్‌పై దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి**

**దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 03:**
నూటికి 90 శాతం జనాభా ఉన్న బహుజన కులాల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రమని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో వేల మంది బడుగు బలహీన వర్గాలు బలిదానం చేస్తే సాధించిన తెలంగాణ పిడికెడు శాతం లేని అగ్రకులాలకు వేలుబడిగా మారిందని, దొడ్డి కొముర‌య్య స్ఫూర్తితో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లందరూ సామాజిక తెలంగాణ సాధన లక్ష్యంగా మరో పోరాటానికి సిద్ధం కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు

నేడు హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మా ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, తొలి అమరవీరులు దొడ్డి కొమరయ్య 97వ జయంతిని ఘనంగా నిర్వహించారు ముందుగా దొడ్డి కొముర‌య్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు

ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ విముక్తి కోసం వెట్టి చాకిరి నిర్మూలనకోసం సమ సమాజ స్థాపనకే, భూమి, భుక్తి, విముక్తి కోసం నాలుగు వేల మంది అమరవీరులైతే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరవీరులు దొడ్డి కొమరయ్య కె దక్కిందని ఆయన అన్నారు కొముర‌య్య ఆశయ సాధన కోసం బడుగు బలహీన వర్గాలు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు

ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి మొదలుకొని తొలిదశ, మలిదశ తెలంగాణ పోరాటాల్లో సబ్బండ కులాల వారే ముందుండి పోరాడారని అనేక త్యాగాలు, బలి దానాలు చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు

బలిదానాలు బడుగులు చేస్తే ముఖ్యమంత్రి పీఠాలు పరిపాలన పగ్గాలు మాత్రం పిడికెడు శాతం లేని అగ్రకులాలు దక్కాయన్నారు

వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని దొరలు, పటేళ్లు పంచుకుని పరిపాలిస్తున్నారని ఆయన అన్నారు, దొడ్డి కొముర‌య్య స్ఫూర్తితో బీసీ ఎస్సీ ఎస్టీలు రాజ్యాధికారాన్ని సాధించాలని ఆయన పిలుపునిచ్చారు

బిసి యువజన సంఘ రాష్ట్ర సగర ఉప్పరి సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ ఏ కులాల అధ్యక్షులు ప్రొఫెసర్ బాగయ్య, ముదిరాజ్ సంగం రాష్ట్ర అధ్యక్షులు పిట్ల



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బహుజన మహనీయులైన దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న, ప్రొఫెసర్ జయశంకర్, మారోజు వీరన్న, కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహాలను ట్యాంక్ బండ్ పై నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు బీసీ మహనీయులపై ప్రభుత్వాలు వివక్షత చూపిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో కనకల శ్యాంకుర్మా జాతీయ అధ్యక్షులు నగేష్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ బీసీ జన సేన రాష్ట్ర అధ్యక్షులు సింగం నగేష్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూదాని సదానందం, కార్యదర్శి జాజుల లింగం, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్, నాయకులు గణం నరసింహ, నరసింహనాయక్, పానుగంటి విజయ్, సిద్ధాంతం శ్యామల, దేవిక, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు దమ్ముంటే నోటీసులు ఇవ్వాలి?

**ఆయన ఒక రాజకీయ అవకాశవాది**

**ప్రభుత్వంపై విమర్శలు చేసే నైతక హక్కు లేదు**

**రైతులను ఓదార్చకపోవటం దురదృష్టకరం**

**వారిపై ప్రేమ ఉంటే ఎందుకు బేడీలు వేయించావు**

**ఆయన హయాంలో పదేళ్లు కుంభకోణాల పాలనే**

**కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి ధ్వజం**

**హైదరాబాద్, (వెలుతురు న్యూస్):**
కరువు, వడగళ్లు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు ప్రజల మీద ప్రభావం చూపుతా యని, ముఖ్యంగా రైతుల మీద ప్రభావం చూపుతాయని, మాజీ సీఎం కేసీఆర్ ఎండిన పంటల పర్యటన ఒక రాజకీయ విన్యాసం మాత్రమేనని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. ప్రజలను ఆదుకోవడానికి సలహాలు ఇవ్వలాని, రైతులకు ధైర్యం చెప్పకుండా.. ఓదార్చకుండా పార్లమెంట్ ఎన్నికల కోసం రాజకీయం చేయడం దురదృష్టకరమని విమర్శించారు. కరువు వచ్చినప్పుడు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు విధివిధానాలు ఉంటాయని, ఎక్కడ, ఎంత పంట నష్టం జరిగింది అనేది ప్రభుత్వం అంచనాలు ప్రభుత్వం వేస్తుందన్నారు. గ్రామాలలో ఉండే కూలీలకు, పశువులకు మేత సమస్యలు ఉంటాయి.. వాటిని ఎలా పరిష్కరించాలనే దానిపై దృష్టి సారించాల్సి ఉంటుంది.. కేసీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు రైతులు




ఆత్మహత్యలు చేసుకున్నారు.

ఆయన నియోజకవర్గం సిద్దిపేటలో కూడా నాడు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గతంలో రైతులు ఆత్మహత్యలు చేసుకోకూడదు అని రామచెన్నారెడ్డితో ఏకసభ్య కమిటీ ఏర్పాటు చేశాము...రైతులకు ఉన్న బ్యాంకు రుణాలు మాఫీ చేశాం..ప్రైవేటు రుణాలు ప్రభుత్వం తీసుకున్నది... కేసీఆర్ పదేళ్లు సీఎంగా చేసినా కళ్లు తెరవడం లేదని విమర్శించారు. కేసీఆర్‌కు రైతుల మీద ప్రేమ ఉంటే.. ఖమ్మం రైతులకు బేడీలు ఎందుకు వేయించారో చెప్పాలని ప్రశ్నించారు. ఆ రైతుల న్యాయ పోరాటం కోసం కాంగ్రెస్ తరపున ఉచితంగా లాయర్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో కులాల సంచారంతో రాజకీయాలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో గొర్లు, పశువులు, చేపలు పంపిణీలో ఎన్నో కుంభకోణాలు జరిగాయి.

కేసీఆర్‌కి రాజకీయ అవకాశం కల్పించింది కాంగ్రెస్ పార్టీనే. కేసీఆర్ ఒక రాజకీయ అవకాశ వాది.. దేశ రాజకీయాలలోకి వెళ్లాలని బీఆర్ఎస్ పెట్టాడు.. ఇప్పుడు టీఆర్ఎస్, బీఆర్ఎస్ రెండు పోయాయి. ఆయన ఆశకు అంతు లేదు.

రాష్ట్రాన్ని నాశనం చేసిన మీకు తమ ప్రభుత్వం మీద విమర్శలు చేసే నైతిక హక్కు లేదని హితవుపలికారు. కేటీఆర్ కు దమ్ముంటే నాకు నోటీసులు ఇవ్వండి. మంత్రిగా పని చేసిన వారు ఎవరికైనా నోటీసు లు పంపవచ్చా..? నోటీసులు, కోర్టులు అని భయపెట్టించే ప్రయత్నం చేయడం అంటే తప్పు చేశారు కాబట్టే. కేసీఆర్ రైతు బంధు ఆయన జేబులో నుంచి ఇచ్చాడా అని ప్రశ్నించారు. రైతులను, పేదలను భయపెట్టి నిషేధిత జాబితాలో పెట్టి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని విమర్శించారు.

# మాట తప్పిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

**ఫిరాయింపులకు కాదు పంటలను కాపాడేందుకు గేట్లు తెరవాలి**

**మళ్లీ ఆ పార్టీకి ఓటేస్తే మాకు అసెంబ్లీలో ప్రశ్నించే అవకాశం ఉండదు**

**దేవుడి పేరుతో రాజకీయం తప్ప బీజేపీ ఏం చేసింది?**

**ఢల్లీలో తెలంగాణ గళం వినిపించాలంటే**

**భువనగిరిలో మల్లేష్‌ను గెలిపించుకోవాలి**

**మాజీ మంత్రి హరీష్‌రావు పిలుపు**

**భువనగిరి, (వెలుతురు న్యూస్):**
ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసగించిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి హరీష్‌రావు పిలుపు నిచ్చారు. బుధవారం భువనగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొన్నారు. 2014లో పార్టీని లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించుకున్న స్ఫూర్తితో 2024లోనూ గెలిపించాలని పిలుపునిచ్చారు. 40



రోజులు కష్టపడితే భువనగిరిలో గెలుస్తామని అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయని కాంగ్రెస్ నిజస్వరూపం ప్రజలకు తెలిసింది...ఆ పార్టీకి ప్రజలే గుణపాఠం చెబుతారని




వ్యాఖ్యానించారు. దానం నాగేందర్, కడియం కావ్య, రంజిత్ రెడ్డి, పట్నం సునీతలు పార్టీ మారడాన్ని ప్రజలు హర్షించడం లేదు. స్వార్థపరులే పార్టీలు మారుతున్నారు. వారిని ఓడిరచాలని కార్యకర్తలు కసితో ఉన్నారు. భువనగిరిలో పోటీ చేస్తున్న క్యామ మల్లేష్ బలహీన వర్గాల నేత. ఎన్నో ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని, ఆయనను పార్లమెంటుకు పంపితే న్యాయం జరుగు తుందని అన్నారు. ఇక్కడి కాంగ్రెస్ అభ్యర్థి రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసి బహిష్కరణకు గురైన వ్యక్తి అని అతనితో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ నేతలు వందరోజుల్లో హామీలను అమలు చేయకపోగా అబద్ధాలు మాట్లాడుతున్నారు.. ఎన్నికల కోడ్ అడ్డం పెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనకు వందరోజులు నిండాకే కోడ్ అమల్లోకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆరు గ్యారంటీల్లో తొలి హామీ మహిళలకు రూ.2500 ఇస్తామని అమలు చేయలేదన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ, వడ్లకు రూ.500 బోనస్, రూ.4 వేల పింఛన్, 15 వేల రైతుబంధు, తులం బంగారం, రూ.4 వేల నిరుద్యోగ భృతి, విద్యార్థులకు రూ.5 లక్షల బ్యాంకు కార్డు వీటిలో ఒక్క హామీ కూడా అమలు కాలేదని దుయ్యబట్టారు. మాట తప్పిన కాంగ్రెస్‌ను ఓడిరచి బుద్ధి చెప్పా లని పిలుపునిచ్చారు.


నిరుద్యోగులకు 4 వేలు ఇస్తామని రేవంత్ చెప్పిండు. ప్రియాంకా గాంధీ ఈ భువనగిరిలోనే హామీ ఇచ్చింది. కానీ అలాంటి హామీనే ఇవ్వలేదని అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి చెప్పిండు. కేసీఆర్ మాటంటే మాటే. అధికారంలోకి రాగానే రూ.200 పెన్షన్‌ను వెయ్యి చేసిండు. మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి పింఛన్ రూ.2 వేలు చేసిండు. కాంగ్రెస్ హామీలు అమలు కావాలంటే ఎన్నికల్లో ఆ పార్టీ మెడలు వంచాలని పిలుపునిచ్చారు. మళ్లీ కాంగ్రెస్‌కు ఓటేస్తే.. ప్రజలను మోసం చేసినా తమకే ఓటేశారని ప్రచారం చేసుకుంటారని, మేం అసెంబ్లీలో ప్రశ్నించడానికి వీలుండదని చెప్పారు. రేవంత్ పేగులు మెడలో వేసుకంటానని అంటున్నాడు. ఆయనేమన్నా రాక్షసు డా? మానవీయ పాలన అందించాలి తప్ప ఇవేం మాటలు అని హితవు పలికారు. రైతులకు ఇచ్చిన ఏ హామీని కూడా అమలుచేయని కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. ఫిరాయింపులకు కాదు, పంటలను కాపాడటానికి గేట్లు తెరవాలని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బీజేపీ కూడా ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదు. గ్యాస్, పెట్రోల్ ధరలను భారీగా పెంచింది...నల్లధనం తేలేదు... 2 కోట్ల ఉద్యోగాలివ్వలేదు... దేవుడి పేరుతో రాజకీయాలు తప్ప ప్రజలకు చేసిన మేలేంటో బీజేపీ చెప్పాలని ప్రశ్నిం చారు. ఢల్లీలో తెలంగాణ గళం వినిపించాలంటే మన క్యామ మల్లేష్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

# సంపాదకీయం..

## అవినీతిపై చర్యలకు ఉపక్రమించాలి

విపక్ష బిఆర్ఎస్ తాను చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతోంది. గతంలో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడడంతో ఎదురుదాడి మంత్రం ప్రయోగిస్తోంది. తామంతా సుద్దపూసలం అన్నట్లుగా కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు పాడిందే పాటగా పాడుతున్నారు. ఓ వైపు దర్యాప్తు సంస్థలు ఒక్కో అవినీతి పుట్టను తవ్వి పెడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్, ప్రాజెక్టల కుంభకోణాలు,అ వినీతి, ధరణి ఇలా ఒక్కటేమిటి అనేక రకాలుగా అవినీతి చెదను గుర్తించారు. పదేళ్లలో వందేళ్ల విధ్వంసం జరిగిందని సిఎం రేవంత్ కూడా పత్రికా ముఖంగా ప్రకటిస్తున్నారు. అయినా సిగ్గూఎగ్గూ లేకుండా ఎదురుదాడే మంత్రం అన్నట్లుగా బిఆర్ఎస్ నేతల వ్యవహారం ఉంది. నిజానికి ఇంతటి విధ్వంసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా జరగలేదు. గతంలో కరెంట్, మంచినీళ్లు, సాగునీటి ఆందోళనలను పత్రికల్లో రాకుండా, సోషల్ మీడియాలో రాకుండా మేనేజ్ చేసిన ఘనులు వీరు. ఏదైనా వార్త వస్తే విలేకర్లపై కేసులు పెట్టారు. తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్న వేళ సిఎం పదవి కత్తిమీద సాము లాంటిదే. ఈ క్రమంలో అందరినీ కలుపుకుని అవినీతికి పాల్పడ్డ చెదపురుగులను ఏరిపారేయాల్సిందే. అలాగే రాజకీయంగా వారిని ఎండగట్టాల్సిందే. ప్రజలు నేరుగా బాధితులు కనుక ..ఈ విషయంలో ప్రజా మద్దతు రేవంత్‌కు దక్కుతుంది. ఇప్పటికీ విపక్ష బిఆర్ఎస్ చేస్తున్న గోలను ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సమతుల్యతను పాటిస్తూ..కెసిఆర్ అవినీతి పాలనను ఎండగడుతూనే ముందుకు సాగాలి. ప్రజాప్రభుత్వమన్న పేరు వచ్చేందుకు కృషి చేయాలి. అలాగే రేవంత్ కూడా త్రివిక్రముడిగా ముందుకు సాగాలి. ఇటు అంతర్గత శత్రువులను, అటు బాహ్య శత్రువులను ఎదుర్కోవాలి. ప్రధానంగా బిఆర్ఎస్, బిజెపిలను కూడా ఎదుర్కొనేలా శక్తి సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్ఇనకలు ఇందుకు అతిపెద్ద పరీక్ష పెట్టబోతు న్నాయి. ఎందుకంటే బిఆర్ఎస్, బిజెపి లోపాయకారి ఒప్పందం చేసుకున్నాయని స్వయంగా సిఎం ఆరోపిస్తున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా ముందుకు సాగాల్సి ఉంటుంది. ఇంటాబయట విమర్శలను ఎదుర్కొంటూ ముందుకు సాగాలి. కఠినంగా వ్యవహరించడం కూడా అలవర్చు కోవాలి. నిర్ణయాలు తీసుకోవడంలో నిక్కచ్చిగా వ్యవహరించాలి. ఎన్నికల హామీలను అమలు చేసేలా వ్యూహాలను అమలు చేసుకోవాలి. అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను ఢీకొనే ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ప్రధానంగా కెసిఆర్‌ను ధైర్యంగా విమర్శిస్తూ.. అవినీతి కేసులను బట్టబయలు చేస్తూ ముందుకు సాగడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు ఈ విషయం గుర్తించి మసలుకోవాలి. ఎందుకంటే కాంగ్రెస్ ఓ జాతీయ పార్టీ. జాతీయ పార్టీలో పెత్తనం రకరకాలుగా ఉంటుంది. కాంగ్రెస్‌లో స్వేచ్ఛగా బాధ్యతలు నిర్వహించే అవకాశం రానీయరు. అయినా కెసిఆర్‌ను, బిఆర్ఎస్‌ను ఢీకొని గట్టిగా ఎదురొడ్డి నిలిచేలా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో సత్తా చాటితే రేవంత్ మరింత బలోపేతం అవుతారు. సీనియర్లు కావచ్చు..జూనియర్లు కావచ్చు...పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ట పెరేందుకు అవసరమైన మేరకు మాత్రమే నడుచుకుంటే తప్ప మున్ముందు కాంగ్రెస్ మరిన్ని విజయాలు సాధించలేదు. సహజంగానే బీఆర్ఎస్ పాలనకు.. కాంగ్రెస్ పార్టీ పాలనకు తేడా ఉంటంది. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ కావడం వల్ల అక్కడ పార్టీ చీఫ్ కేసీఆర్ చెప్పిందే వేదం.. చేసిందే చట్టం. ఆయన ఎవరి మాటా వినాల్సిన పని లేకుండా నిరంకుశంగా పదేళ్లు పాలించారు. పదేళ్లలో ఏం చేశారో ఇప్పుడు చూస్తున్నాం. కరువు వచ్చిందంటే కాంగ్రెస్ తెచ్చిందని బుర్రలేని మాటలు మాట్లాడుతున్నారు. ఇది రైతులు కూడా అర్థం చేసుకోగలరు.
కేసీఆర్‌కు హైకమాండ్ అంటూ ఎవరూ లేరు. ఆయనే హైకమాండ్. అందుకే తన మాటే శాసనం అన్న రీతిలో సాగారు. అనేక అవకతవకలను వెలికితీస్తున్న క్రమంలో ఇక్కడే సిఎంగా రేవంత్ కొంత కఠినంగానే ఉండాలి. ప్రజలకు ఇచ్చిన హామీలు, చేయాల్సిన పనులు లక్ష్యంగానే ముందుకు సాగాలి. వ్యక్తిగత వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వరాదు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే వేగంగా దూసుకు పోవాలి. ప్రజల్లో పాలనపట్ల నమ్మకం కలిగించాలి. మంత్రులు కావచ్చు.. లేదా ఎమ్మెల్యేలు కావచ్చు ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలి. ఈ క్రమంలో బిఆర్ఎస్ అవినీతిని ఎండగడుతూనే ప్రజల సంక్షేమం కోరి ముందుకు సాగాలి. పనుల్లో వేగం పెంచాలి. ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూనే ఇవ్వని అనేకానేక పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే ప్రయత్నాలు చేయాలి. సాగు,తాగునీటి రంగాలను చక్కదిద్దే ప్రయత్నాలను ముమ్మరం చేయాలి. ఎన్నికలయ్యాక వేగంగా ప్రజల్లో సమస్యలపై పరిష్కారానికి చర్యలకు పూనుకోవాలి. వచ్చే వర్షాకాలం నాటికి నీటి నిల్వలు పెంచడం, సాగునీటి రంగాన్ని ఆధునీక రించడం వంటి ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. కెసిఆర్ అండ్ కో చేస్తున్న ఆరోపణలను గట్టిగా తిప్పి కొడుతూనే..వారి అవినీతిపై వేగంగా చర్యలకు ఉపక్రమించాలి. కేవలం ఆరోపణలతో కాలక్షేపం చేస్తే ప్రజలు కూడా నమ్మరు. చేసిన ఆరోపనలను నిరూపించగలగాలి. అప్పుడే ప్రజల్లో బలమైన నమ్మకం ఏర్పడుతుంది.

## భారత నారీ రత్నాలు




విభిన్న మతాలు, వర్గాలు, ప్రత్యేక సామాజిక నేపథ్యాలున్న అటువంటి నారీరత్నాలను కూర్చి, పేర్చిన పూదండ ఇది. మీరాబాయి, పన్నాధాయ్, రాణి దుర్గావతి, చాంద్ సుల్తానా, నూర్జహాన్, రాజమాత జిజాబాయి, తారాబాయి, రాణి భవానీ, అహల్యాబాయి, వీరనారి చెన్నమ్మ, మహారాణి లక్ష్మీబాయి, బేగం హజ్రత్ మహల్, అనీ బీసెంట్, పండిత రమాబాయి, మాతా శారదా దేవి, రమాబాయి రానడే, సోదరి నివేదిత, కస్తూర్బా, సరోజినీ నాయుడు, సుభద్రా కుమారి చౌహాన్ల వీరోచిత, త్యాగమయ చరిత్రల పరిచయం- అన్ని తరాలకు మరీ ముఖ్యంగా ప్రస్తుత తరానికి మార్గదర్శకంగా, ఒక ప్రేరణగా నిలుస్తుంది. వారిలో చైతన్యాన్ని నింపడంకన్నా ముందు జడత్వాన్ని పోగొట్టగల శక్తి ఈ పుస్తకానికి ఉందని కచ్చితంగా చెప్పవచ్చు.

మీరాబాయి జీవితగాథను అక్షరీకరించిన రచయిత చివర్లో ..."ప్రపంచంలోని చక్రవర్తుల చరిత్ర కాలగర్భంలో కలిసిపోవచ్చుగానీ మీరాబాయి మాత్రం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉండిపోతుంది" అని వ్యాఖ్యానించాడు. "కర్తవ్య నిర్వహణలో భాగంగా కన్నబిడ్డను బలిదానం చేసిన పన్నాధాయ్ లాంటి వీరమాత ధన్యురాలు.నేటికీ చిత్తోడ్ లోని తల్లులు తమ బిడ్డలకు పన్నా కథను కథలుకథలుగా చెప్పకుంటుంటారు". ఇటువంటివే మరికొన్ని ... "అక్బర్ చక్రవర్తికి తను పంపే నజరానా పర్యవసానం యుద్ధమేనని రాణి దుర్గావతికికూడా తెలుసు.



ఇదీ- నిప్పని తెలిసీ చెలగాటమాడిన రాణీ దుర్గావతి తెగువ, చతురతకూడా.

అనేక సంక్షోభాల్లో చాలాకాలం ప్రత్యక్షంగా పాలుపంచుకోవడమేగాక అక్బర్, జహంగీర్, షాజహాన్, ఔరంగజేబుల పాలనను కళ్ళతో చూసిన నూర్జహాన్ ను గురించి తెలుసుకోవడం అంటే మొగలాయీల పాలనను అర్థం చేసుకోవడం. ఆమెది అంత ప్రభావవంతమైన జీవితం. "నూర్జహాన్ సమకాలికులలో ఆమెతో పోటీపడగల స్త్రీ ప్రపంచంలోనే ఎవరూ లేరు. సమానులలో ఒక్క ఎలిజబెత్ మాత్రమే గుర్తొస్తారు.

"తను కన్న స్వప్నం తన జీవితకాలంలోనే సాకారంగా చూడగల సౌభాగ్యం చాలా కొందరికే లభిస్తుంది. అటువంటి అదృష్టవంతులయిన మహిళల్లో ఛత్రపతి శివాజీ తల్లి జీజాబాయి ఒకరు." "ఝాన్సీలక్ష్మీబాయికన్నా ముందే మన స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ... 19వ శతాబ్దంలోనే మొట్టమొదటిసారి ఆంగ్లేయులను ముప్పుతిప్పలు పెట్టిన భారత వీరాంగన చెన్నమ్మ."

బడి పుస్తకాలు బతుకుతెరువుకు ఉపయోగపడతాయి. ఇటువంటి పుస్తకాలు బతుకుకు ఒక అర్థం, పరమార్థం తెలిసేటట్లు చేస్తాయి.

**(భారత ప్రభుత్వ ప్రచురణల విభాగం, 6వ ముద్రణ, పేజీలు-147, వెల-రు.140,**

**లభ్యత- అన్ని కేంద్ర ప్రభుత్వ, ప్రైవేటు ప్రచురణకర్తల విక్రయ కేంద్రాల్లో)**

## పర్యావరణ విధ్వంసంతో
# రికార్డుస్థాయి ఎండలు

పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం,ప్యారిస్ ఒప్పందానికి అనుగుణంగా నడచుకోక పోవడం వంటి కారణాలతో దేశంలో ఏటేలా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. హిమానీ నదాలు కరగి పోతున్నాయి. దీంతో ప్రతికూల వాతావరణ పరిస్థితులు సాధారణం అయ్యాయి. దేశంలో గత 122 ఏండ్లలో ఎన్నడూ లేనంతగా మార్చి నెలలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. పశ్చిమ అలజడులు లేకపోవడం వల్ల వర్షపాతంలో లోటు ఏర్పడిందని, అందుకే ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని వివరించింది. గతేడాది తక్కువ వర్షపాతం నమోదైందని, అది సాధారణం కన్నా 71 శాతం తక్కువని తెలిపింది. 1901 మార్చి నుంచి ఇంత తక్కువ నమోదు కావడం ఇది మూడోసారని చెప్పింది. రాష్ట్రంలో భానుడు భగ్గు మంటున్నాడు. గరిష్ట ఉష్ణోగ్రతలు 43.2 డిగ్రీలు దాటుతుండటంతో ఇండ్ల నుంచి బయటికొచ్చేందుకు జనం జంకుతున్నారు. వేడిగాలుల తీవ్రత అధికంగా ఉంటోంది. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల లోపు బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్టు వెల్లడించింది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని వైద్యారోగ్యశాఖ సూచించింది. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలని కోరింది. ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్ మంగళవారం సలహాలు, సూచనలు జారీ చేశారు. ఎండలో పనిచేయడం, ఆటలాడటం చెప్పులు లేకుండా బయట తిరగడం వంటివి చేయవద్దని చెప్పారు. పార్క్ చేసిన వాహనాల్లోకి పిల్లలు, పెంపుడు జంతువులు వెళ్లకుండా చూడాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో వంటగదికి దూరంగా ఉండటం



మంచిదని సూచించారు.

మద్యం, చాయ్, కాఫీ, స్వీట్స్, కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండాలని చెప్పారు. శరీర ఉష్ణోగ్రతలు 40.5 సెంటిగ్రేడ్ కంటే ఎకువగా నమోదవడం, విపరీతమైన చెమట, దాహం వేయడం, మగత, బలహీనత, తలతిప్పడం, కండరాలు పట్టేయం వంటి లక్షణాలు కనిపిస్తే అప్రమత్తం కావాలని సూచించారు. జంటనగరాల్లోనూ ఎండలు మండుతున్నాయి. గ్రేటర్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో 41-42 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధారణంగా 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతుండడంతో వడగాల్పుల ప్రభావం అధికంగా కనిపిస్తోంది.

జనసంచారం తగ్గి రోడ్లు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. అత్యధికంగా మూసాపేట- 41.9, ఖైరతాబాద్, చందానగర్- 41.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# చట్టసభల్లో రైతు ప్రాతినిధ్యమేది?

భారతీయుల ప్రధాన వృత్తి వ్యవసాయం. దేశ జనాభాలో సుమారు 60% మంది వ్యవసాయం లేదా దాని అనుబంధ పరిశ్రమల ద్వారా ఉపాధి పొందుతున్నారు. అయితే ప్రభుత్వ పాలనా పరంగా అత్యంత నిర్లక్ష్యానికి గురవుతున్న రంగం కూడా అదే. వ్యవసాయాన్ని, రైతుల ఆర్థిక పరిస్థితులను ఒక పరిపూర్ణ ప్రణాళిక ద్వారా మెరుగుపరచకుండా క్షతగాత్రుడికి బ్యాండేజి కట్లు కట్టినట్లు అరకొర పథకాలతో ఎన్నికల్ని దాటేందుకు మాత్రమే ప్రతి ప్రభుత్వం ఆలోచిస్తోంది. రైతులకు అవసరమైన విత్తనాల, ఎరువుల ధరలు పెరగని సంవత్సరం లేదు. నకిలీ మందుల బెడద తీర్చేవారు లేరు. మద్దతు ధర కాగితాలకే పరిమితం. నకిలీ విత్తనాలు, పెస్టిసైడ్స్ అమ్మే, పంటను కొనే వ్యాపారుల చేతుల్లో రైతులు నిండా మునుగుతున్నారు.

ఎన్ని కఠిన చట్టాలు ఉన్నా అమాయక రైతులకు వాటి ప్రయోజనం దక్కడం లేదు. వ్యవసాయం శాఖ నుండి ఎలాంటి శిక్షణ, రక్షణ లేక దిక్కులేని పరిస్థితుల్లో బతుకుతున్నారు. దీనికి ప్రధాన కారణం చట్ట సభల్లో రైతు ప్రతినిధులకు తగిన స్థానం లేకపోవడమే అనుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లోంచి వచ్చిన అగ్ర వర్ణాల నేతలందరూ తాము రైతులమే అని చెప్పుకుంటారు. కానీ వారంతా వందల ఎకరాల భూస్వాములే తప్ప సాగు కష్టనష్టాల ను ఎదుర్కొంటున్న రైతులు కాదు. ఇంకా చెప్పాలంటే భూమికి యజమానులై వేలాది కౌలు రైతుల ఉసురు పోసుకుంటున్నవారని కూడా చెప్పవచ్చు. భూమి ఉన్నందుకు రైతుబంధు తీసు కుంటున్నాం, అందులో తప్పేంటి అని నిర్లజ్జగా వాదించే నాయకులను మనం చూస్తున్నాం. తెర వెనుక కౌలు రైతుల అరగోసకు తామే కారణమని తెలిసీ దాస్తున్న సత్యమిది. అందరూ రైతు కుటుంబం నుంచి వచ్చామని చెప్పుకున్నా నాగలి పడుతున్నవారు మాత్రం కాదు.

వ్యవసాయిక కుటుంబాల్లోంచి వచ్చిన రాజకీయ నాయకులంతా కాంట్రాక్టుల్లో, రియల్ ఎస్టేట్ దందాల్లో, వ్యాపారాల్లో, న్యాయవాద వృత్తిలో స్థిరపడి భారీగా ఆదాయాన్ని పొందుతున్నవారే. వారిని రైతు ప్రతినిధిగా లెక్కించలేము. రైతుల కోసం ఉద్యమాలు చేపట్టేవారు, చట్ట సభల్లో వారి సమస్యలపై గట్టిగా ప్రశ్నించేవారు మాత్రమే రైతు ప్రతినిధులుగా పరిగణింపబడతారు. ఈ రోజుల్లో ఏ పార్టీ తరపున గెలిచినా చట్ట సభల్లో రైతుల పక్షాన గట్టిగా గొంతెత్తేవారు, ప్రభుత్వ నిర్ణయా లను నిలదీసేవారు, నిరసన తెలిపేవారు పూర్తిగా కరువయ్యారు. అందుకే దేశంలో రైతు బతుకు కేవలం వ్యాపారవేత్తల లాభాలకు బలవుతోంది. పార్టీకి ఆర్థికంగా సాయపడేవారి కోరిక మేరకు బడ్జెట్ తయారు చేయడంతో పాటు, చట్టసభల్లో ఉన్న సభ్యులకు సాగు బాధలు స్వయంగా తెలియకపోవడం వల్ల వారి పట్ల తేలికభావం ఏర్పడింది. పైగా ఉన్నత వర్గాలకు చెందిన వారికి శ్రమ జీవులపై సానుభూతి ఉండకపోవడంతో పేదల అవసరాల పట్ల వారికి నిరాసక్తి ఉంటుంది.

అందుకే చట్టసభల్లో రైతు కష్టాలను తెలపడానికి అందులో సభ్యులుగా రైతులు లేదా రైతు ఉద్యమ నేతలు ఉండాలి. అయితే ఈ రోజుల్లో ఏ పార్టీ వారికి టికెట్ ఇచ్చే ఆలోచనలో లేదు. వారు



స్వయంగా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే పరిస్థితులు లేవు. జంప్ జిలానీలకు టికెట్లు సర్దే విషయంలో తలమునకలైన పాలక పార్టీలకు కనీసం ఒకరిద్దరినైనా రైతుల పక్షాన సభలో కూచోబెడదామన్న ఇంగితం లేదు. రాజ్యసభ, విధానమండలి కూడా పార్టీలని మేపేవారితోనే నింపుతున్నారు. పార్టీల మారడం కూడా సంఘసేవ అని చెప్పుకొనే స్థాయిలో మనవాళ్లున్నారు. ప్రస్తుత తెలంగాణ విధాన మండలిలో ఒక్క రైతు ప్రతినిధి కానరాడు. జనాభాలో సగం మందికి ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయం తరపున చట్టసభల్లో కనీసం 10 శాతమైనా లేకపోవడం మన దౌర్భాగ్యం.

ఒకప్పుడు రైతుల సమస్యలపై అవగాహన కలవారిని వ్యవసాయశాఖ మంత్రిగా ఎంపిక చేసేవారు. సుదీర్ఘ రాజకీయ జీవితం గల వడ్డే శోభనాద్రీశ్వరరావు వ్యవసాయం మంత్రిగా సభలో రైతుల గురించి పక్షపాతం లేకుండా మాట్లాడేవారు. కోనేరు రంగా రావు పేదలకు భూపంపిణీ విషయంలో ఆనాటి ప్రభుత్వానికి విధివిధానాలు రూపొందించి అందించారు. రైతు నేపథ్యం గల జువ్వాడి చొక్కా రావు తెలంగాణలో సాగు, తాగు నీటి పారుదల సౌకర్యాలకై ఎంతో కృషి చేశారు. దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఆయన పేరు పెట్టారు. వ్యవసాయ మంత్రిగా పని చేసిన ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు వ్యవసాయంలో డాక్టరేట్ చేసి పాఠాలు కూడా చెప్పా రు. చట్ట సభ్యుడిగా ఆయన ఎన్నో వ్యవసాయ సంస్కరణల కమిటీల్లో సభ్యులుగా ఉన్నారు. యలమంచిలి శివాజీ రాజ్యసభలో, బయటా రైతు శ్రేయోభిలాషిగా కృషి చేశారు. వ్యవసాయ పద్ధతులపై సాధికారిత గల రైతునేత ఆయన.

గత పదేళ్లుగా పార్లమెంట్‌లో రైతు నేపథ్య ప్రజా ప్రతినిధుల సంఖ్య తగ్గిపోతోంది.

వందకు పైగా గ్రామీణ జీవితాల్లోంచి వచ్చిన సభ్యులు ఉండే లోక్‌సభలో ఇప్పుడు కేవలం 38 మంది మాత్రమే వ్యవసాయం కుటుంబాల్లోంచి వచ్చినవారున్నారు. 40 % సభ్యులు తమ అఫిడవిట్‌లో సాగు భూమి కలిగి ఉన్నా అది కేవలం స్థిరాస్తిగానే లెక్కించాలి. మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ నికార్సయిన రైతు పక్షపాతి. నెహ్రూ ప్రతిపాదించిన సామూహిక వ్యవసాయ పద్ధతిని ఆయన వ్యతిరేకించి రైతుకు భూమిపై హక్కు ఉండాలని కృషి చేశారు. ఆయన సమాధిని కిసాన్ ఘాట్ అని పిలుస్తారు. ఆయన జన్మదినాన్ని కిసాన్ దివస్‌గా ప్రకటించారు. దేవీలాల్, అజిత్ సింగ్ కూడా వ్యవసాయ శాఖా మంత్రులుగా తమ ముద్ర వేశారు. అయితే వీరితో పోల్చదగ్గ నేతలెవరూ ప్రస్తుతం చట్టసభల్లో లేరు. రైతు పక్షాన నిలబడాలనే నిబద్ధత పూర్తిగా లోపించింది. ప్రస్తుతం రైతుల సంస్థలపై ఉద్యమిస్తున్న వారెవరూ ఎన్నికల్లో నిలబడి గెలిచే అవకాశం లేదు. వారిని ఏ పార్టీ కూడా తమ అభ్యర్థులు ప్రకటించేందుకు సిద్ధంగా లేవు.

యుపిలో రైతుల కరెంటు బిల్లు, నీటి బిల్లు తగ్గించాలని పోరాడిన దివంగత రైతు నాయకుడు మహేంద్ర సింగ్ టికాయత్ రెండు పర్యాయాలు అసెంబ్లీకి పోటీ చేసినా గెలుపు ఆయన్ని వరించలేదు. మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకొనేలా కేంద్రం మెడలు వంచిన రైతు నేత రాకేష్ టికాయత్ 2007లో అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు. హక్కులనేత యోగేంద్ర యాదవ్ కూడా ఆప్ తరపున 2014 లో పార్లమెంటుకు పోటీచేసి గెలవలేకపోయారు. ఇలా నేటి ఎన్నికల పర్వంలో రైతు నేతలు నెగ్గుకు రాలేకపోతున్నారు. పార్టీలు నిజమైన రైతు పక్షపాతులకు టికెట్ ఇవ్వకపోవడం, నిలబడ్డవారిని జనం గెలిపించుకోక పోవడం వల్ల చివరకు రైతుల గురించి చట్టసభల్లో ప్రశ్నించేవారు లేకుండా పోతోంది.

# మళ్లీ మొదలైన ప్రైవేట్ టీచర్ల వెట్టి

రాష్ట్రంలో ప్రైవేట్ రంగంలో విద్యారంగ పటిష్టతకు పాటుపడుతూ సామాజిక సేవ చేస్తున్న ప్రైవేట్ టీచర్లను కార్మికులుగా గుర్తించి వారికి పెన్షన్,పిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని, వారిని కార్మికులగా గుర్తించాలని ప్రైవేట్ పాఠశాలల టీచర్ల యూనియన్ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ అలీ అన్నారు. ఇప్పుటు ప్రైవేట్ టీచర్లు అనేక వృత్తిగతమైన ఇబ్బందులు ఎదుర్కొటున్నారని అన్నారు. ఈ క్రమంలో మళ్లీ విద్యావ్యాపారం మొదలయ్యిందన్నారు. పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే పెద్ద బాధ్యతను మోస్తున్న ప్రైవేట్ టీచర్లు అంతకుమించిన సమస్యలనూ భరిస్తున్నారు. పనిగంటలు పెంచి, ఇతర పనులను కూడా విధుల్లో చేర్చి ప్రైవేట్ టీచర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా వేసవి సెలవుల్లోనూ విధులు నిర్వహించాలని యాజమాన్యాలు హుకూం జారీ చేస్తున్న తీరు తమను వెట్టి కార్మికులుగా చేస్తోందని అన్నారు. టీచర్లనే సేల్స్ మ్యాన్‌లను చేస్తూ ఇంటింటికి తిరిగి విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ టీచర్లకు నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన సెలవుల్లోనూ వివక్ష చూపుతున్నాయి వేసవి సెలవులను సైతం యాజమాన్యాలు సరిగా ఇవ్వకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. వేసవి సెలవుల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెంచే పనిని కూడా టీచర్లకే అప్పజెప్పడం దారుణం అన్నారు. వేసవిలో జీతాలుకూడా ఇవ్వడం లేదన్నారు. ధైర్యం చేసి ఏ టీచరైనా ప్రశ్నిస్తే ప్రైవేట్ అంటే ఇలానే ఉంటుందని, ఉంటే ఉండండి లేకుంటే వెళ్లిపోండని హుకూం జారీ చేస్తున్నాయని అన్నారు. ప్రైవేట్ టీచర్లు తెలంగాణ రాష్ట్రంలో 3 లక్షల మందికి పైగా ఉన్నారని దాదాపు తెలంగాణలోని 90 శాతం మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత వీరిపై ఉందన్నారు. ఉద్యోగం ఉండాలంటే ఇవన్నీ చేయాలని యాజమాన్యాలు ఆదేశాలు జారీ




చేస్తున్నాయి. దీంతో తప్పని పరిస్థితిలో ప్రైవేట్ టీచర్లు అన్ని పనులు చేయాల్సి వస్తుందన్నారు. ప్రైవేట్ టీచర్ల ఉద్యోగ భద్రత గాలిలో దీపం లాంటిదని, ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఊడిగం చేస్తున్న ఉద్యోగభద్రత లేదన్నారు. దీంతో అభద్రతా భావంతో ప్రైవేట్ టీచర్ కొట్టుమిట్టాడుతున్నాడు. అసలే అర కొర జీతాలు ఇస్తూ, మరోవైపు అన్ని పనులు నెత్తిన వేస్తూ ఎదురు చెప్పితే ఉద్యోగాలు ఉండవని యాజమాన్యాలు బ్లాక్‌మేల్ చేస్తున్నాయని పలువురు ప్రైవేట్ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠాలు చెబుతూ, ఇతర రాత పనులు చేస్తూ క్లర్క్‌గా, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు క్యాన్వాసింగ్ కూడా చేస్తూ ప్రచారకర్తలుగా పనులు నిర్వహిస్తున్నారు. దీంతో పనుల ఒత్తిడిలో అసలు పని బోధన చేయలేక పోతున్నామని ప్రైవేట్ టీచర్లు వాపోతున్నారు. వేల రూపాయలను విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వివిధ ఫీజుల పేరుతో యాజమాన్యాలు వసూళ్లు చేస్తూ ఖజానా నింపుకుం టున్నాయి. పాఠశాల ఆస్తులను పెంచుకుంటున్నాయి. కాని అటు విద్యార్థులకు, ఇటు ఉపాధ్యాయులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. తమ సమస్యలను గతంలో అనేక సందర్భాల్లో అధికారులకు, మంత్రులకు వివరించినా పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యంగా మహిళా టీచర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల సాధారణ సమయాలతో పాటు ప్రత్యేక తరగతుల పేరుతో గంటల కొద్దీ క్లాసులు ఏర్పాటు చేయడంతో మహిళా ఉపాధ్యాయులు శారీరక సమస్యలకు గురవుతున్నారు. పి.ఎఫ్, వైద్య, ఇతర సదుపాయాల నిమిత్తం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తమ సమస్యలపై ఆయన సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చిన అమలు కావడం లేదని అన్నారు.



# అక్రమంగా బోర్లు వేస్తూ భూగర్భ జలాలను జలగల్లా పీల్చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి....

### - ఎమ్మెల్యే మాధవరం

**కూకట్‌పల్లి, వెలుతురు:** అక్రమంగా చెరువుల పరిధుల్లో బోర్లు వేస్తూ భూగర్భ జలాలను జలగల్లా పీల్చేస్తున్న వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అక్రమంగా వేసిన బోర్లను తొలగించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను కోరారు. బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని అల్లాపూర్ డివిజన్ లోని సఫ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ లలో భూగర్భ జలాలు ఇంకిపోవడంతో స్థానిక ప్రజల ఇచ్చిన పిర్యాదు మేరకు ఎమ్మెల్యే పర్యటించి పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్రమంగా చెరువుల పరిధుల్లో బోర్లు వేస్తూ భూగర్భ జలాలను జలగల్లా పీల్చేస్తున్న వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమంగా వేసిన బోర్లను తొలగించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను కోరారు. కామునిచెరువు కట్టను అనుకోని వెలసిన ఇళ్లలో ఇష్టారాజ్యంగా మూడు, నాలుగు బోర్లు వేసుకొని ట్యాంకర్లు, టాటా ఏసీ వాహనాల ద్వారా నీటిని విక్రయిస్తున్న వారి ఆగడాలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి అక్రమంగా వేసిన బోర్లను ఎమ్మెల్యేకు చూపించారు. ఎమ్మెల్యే రాకను గమనించిన అక్రమ నీటి విక్రయదారులు వారి ఇళ్లు, షటర్లకి తాళాలు వేసుకొని అక్కడినుంచి వెళ్లిపోయారు. దీంతో ఎమ్మెల్యే జోనల్ కమిషనర్, ఎమ్మార్వో, ఇరిగేషన్, పోలీసు అధికార్లకు ఫోన్ ద్వారా అక్రమంగా బోర్లు వేసి నీటిని విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ బోర్లను వెంటనే తొలగించాలని సూచించారు. కాముని చెరువు, సున్నం చెరువు పరిధిలోనీ అక్రమ బోర్లను తొలగించకపోతే స్థానికులతో కలిసి ధర్నా నిర్వహిస్తానని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ సబేహా బేగం, గౌసుద్దీన్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి

**కూకట్‌పల్లి, వెలుతురు:** ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని పురస్కరించుకుని కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మా రెడ్డి ప్రేమ్ కుమార్ ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 3 న, రాజా




యోధుడు రాజు యుద్ధ భూమిలో శౌర్య సాహసాలకు గుర్తుగా జరుపుకుంటారన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ నైపుణ్యం కలిగిన నాయకుడు, వీర యోధుడని, అతను గెరిల్లా యుద్ధంలో నిపుణుడు మరియు రహస్య సైనిక కార్యకలాపాలను ప్లాన్ చేశాడని, అతని రహస్య యుద్ధం కారణంగా అతన్ని తరచుగా పర్వత ఎలుకని పిలుస్తారన్నారు. శివాజీ మహారాజ్‌కి రామాయణం మరియు మహాభారతం గురించి చాలా తెలుసునని, ఆసక్తిగల పాఠకుడు, అతను ఎటువంటి అధికారిక పాఠశాల విద్యకు హాజరు కాలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినేడి ప్రసాద్, షణ్ముఖ, పసుపులేటి ప్రసాద్, అన్నపరెడ్డి వెంకటస్వామి, పులగం సుబ్బు , రామరాజు , దామోదర్ , మధుసూదన్ రెడ్డి , ఎర్ర రఘు , నాగబాబు , దుర్గా ప్రసాద్ , సురేష్ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రద్దయిన బస్సును యధావిధిగా కొనసాగించాలి

### డిపో మేనేజర్‌కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ నుండి దిల్ సుక్ నగర్ వరకు హయత్ నగర్ డిపో బస్సు కొద్ది రోజులుగా బస్సును ఆపేశారు. హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది కరంగా ఉందని పున ప్రారంభించాలని హయత్ నగర్ డిపో మేనేజర్ కి వినతి పత్రం సమర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, రాచకొండ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.




## మల్కాజ్గిరి టీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని

# భారీ మెజార్టీతో గెలిపించుకుందాం...

### - ఎమ్మెల్యే మధవరం కృష్ణారావు

**కూకట్‌పల్లి, వెలుతురు:** మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధ్వర్యంలో బుధ వారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డిని పరిచయం చేస్తూ కూకట్‌పల్లి నియోజక వర్గం నుంచి అత్యధిక మెజారిటీతో బిఆర్ఎస్ ఎంపీని గెలిపించుకుందామని నియోజకవర్గంలో వేలాది కోట్లతో బిఆర్ఎస్ పార్టీ హయంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గాన్ని గతంలో ఎంతో అభివృద్ధి చేశారని, దశాబ్దాల కల బాలానగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని అనతి కాలంలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాకే దక్కిందని గుర్తు చేశారు. అంతేకా కుండా మురుగునీటి వ్యవస్థను శుద్ధి చేయడానికి ఎస్ టి పి ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని చేసిన అభివృద్ధికి ఓట్లు వేసి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కృష్ణారావు పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# త్యాగానికి ప్రతీక రంజాన్..

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్‌పల్లి, వెలుతురు:** పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. బుధవారం వాజిద్ భాష ఆధ్వర్యంలో అల్లాపూర్ ఎస్డీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డితో కలిసి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు అత్యంత కఠిన నియమ నిబంధనలతో రంజాన్ జరుపుకోవడం అభినందనీయమని పవిత్ర మాసమైన రంజాన్ సందర్భంగా ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు పండ్లు పంపిణీ చేసి ఉపవాస దీక్షను విరమింప చేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ అంటేనే త్యాగానికి ప్రతీకని నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షతో ప్రత్యేక సామూహిక ప్రార్థనలు చేయడం రంజాన్ మాసం గొప్పతనం అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, శేరి సతీష్ రెడ్డి, రేష్మ, మరియు స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.




# ప్రజల సమస్యలే మొదటి ఎజెండా

### - పుర కమీషనర్ సత్యనారాయణ రెడ్డి

**తుర్కయంజాల్, వెలుతురు:** తుర్కయంజాల్ పురపాలక సంఘ పరిధిలోని అన్నీ వార్డులలో ప్రజల సమస్యలే మొదటి ఏజెండాగా పని చేస్తున్నామని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమీషనర్ సత్యనారయణ రెడ్డి అన్నారు. పుర పరిధిలోని రాగన్నగూడ కార్యాలయంలో చైర్ పర్సన్ ఆదేశాలమేరకు, కార్యాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వార్డులో గల ప్రతి సమస్యను పరిష్కరించుటకు తమ వంతుగా కృషి చేస్తున్నామన్నారు.

ప్రజలకు మౌళిక వసతులు కల్పించుటకు కార్యాలయంలో అన్నీ విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. అన్నీ వార్డులలో ఆస్తి పన్ను, వ్యాపార లైసెన్స్‌లు వంద శాతం వసూలుతోనే పుర అభివృద్ధి జరగుతుందన్నారు.

ఎండా కాలములో త్రాగు నీరు సమస్య రాకుండా హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ అధికారులతో 24 గంటలు సమన్వయం చేసుకోవాలన్నారు. చిన్న చిన్న సమస్యలను అక్కడక్కడే పరిష్కరించాలని, ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పవద్దన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్నీ ఆన్లైన్ సేవలను



వినియోగించుకుంటే, సమస్యల పరిష్కారం సులభమవుతుందని అన్నారు. ప్రభుత్వ స్థలాల రక్షణ, పార్కు స్థలాల రక్షణ, హరిత హారం కార్యక్రమంలో వంద శాతం చెట్ల రక్షణ అందరి భాద్యత అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏ ఈ మల్లిఖార్జున్, సానిటరీ ఇన్స్ పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఈ ఈ హరీష్ పాల్గొన్నారు.

# ఫతేనగర్‌లో బిఆర్ఎస్‌కు ఎదురుగాలి


### డివిజన్‌లో చిన్న సారు చిల్లర చేష్టలకు కేడర్ అతలాకుతలం..

### స్థానిక నాయకత్వంపై వ్యతిరేకతతో పార్టీ మారనున్న క్యాడర్..

### ఆపరేషన్ బిజెపి ఇప్పటికే డివిజన్ పరిధిలో బలమైన సామాజిక క్యాడర్‌పై దృష్టి

### ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్న బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి..

**కూకట్‌పల్లి, వెలుతురు:** కూకట్ పల్లి నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో గెలిచిన పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి నియోజకవర్గంలో గట్టి దెబ్బ తప్పేలా లేదు అనే చర్చ సర్వత్రా వినిపిస్తోంది. ప్రత్యేకంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని బలమైన సామాజిక వర్గం బిజెపికి మద్దతు తెలిపేందుకు ఆసక్తి చూపడమే ఇందుకు ప్రధాన కారణమని తెలుస్తోంది.అదే విధంగా మరో రెండు బలమైన సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులతో కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి డివిజన్ లో సంపూర్ణ ప్రచారాన్ని నిర్వహిస్తున్న బిజెపికి గతంలో కాంగ్రెస్ కు పని చేసిన వ్యక్తులు కూడా ఈసారి బిజెపి మద్దతు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే బిఆర్ఎస్ క్యాడర్ పూర్తిగా పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు తేలింది. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు స్థానిక ప్రజా ప్రతినిధి అనుచరుడు క్యాడర్‌పై చేసిన అరాచకాలకు స్థానిక కార్యకర్తలు విసిగి వేసారి పోయినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మారుతున్న రాజకీయ సమీకరణలతో నియోజకవర్గంలో గులాబీ పార్టీకి ఇంకా గట్టి ఎదురుదెబ్బ తగిలే అవకాశాలు




ఆయన కుల కుంపటి రాజకీయాలు చేస్తుండటమే కారణం కానుందని స్థానికంగా చర్చ జరుగుతోంది. పదవిలో ఉన్నంత కాలం తన కులం వారికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. ఇక డివిజన్ లో రోడ్లు, డ్రైనేజీల సమస్యలు అట్లనే ఉన్నాయి. దీంతో కార్యకర్తలు ముకుమ్మడిగా పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. రోజురోజుకు కనిపిస్తున్నాయి. అంతేకాకుండా ఫతేనగర్ ఆపరేషన్ లో కూకట్ పల్లి కి చెందిన వ్యాపారవేత్త క్రియాశీలకంగా పని చేస్తూ స్థానిక రాజకీయ నాయకుల పెద్దల తో సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇలా అన్ని వర్గాలను కలుపుకొని వెళ్లడంలో ఈటల రాజేందర్ సఫలమవుతున్నారని స్థానిక నాయకత్వంపై విశ్వాసం పెరిగింది.



## ఘనంగా దొడ్డి కొమురయ్య కురుమ
# 97వ జయంతి ఉత్సవాలు

**తుర్కయంజాల్, వెలుతురు:**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ చౌరస్తా నీలం సంజీవరెడ్డి నగర్ కురుమ సంక్షేమ సంఘం అధ్వర్యంలో పట్నం రమేష్ కురుమ అధ్యక్షతన దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో వెట్టి చాకిరి దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన తొలి తెలంగాణ వాది దొడ్డి కొమరయ్య కురుమ అని అన్నారు. మిషనరీ దేశ్ముఖ రామచంద్ర రెడ్డి ప్రజల పట్ల అతి క్రూరంగా వివరించేవాడు దీనికి వ్యతిరేకంగా దొడ్డి కొమరయ్య దేశముఖకు వ్యతిరేకంగా పోరాడి ప్రజలకు స్వేచ్ఛ అందించిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పుర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, సామ భీమిరెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గుడ్ల అర్జున్, ఓర్సు శ్రీనివాస్, వివిధ పార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్గోల్ మైనార్టీ బాలుర పాఠశాల
# విద్యార్థులకు ఇఫ్తార్ విందు

**జహీరాబాద్, 03 ఏప్రిల్ వెలుతురు :**
ముస్లిం సోదరులు ఎంతో ప్రతిష్టాత్మకంగా రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షల సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం అల్గోల్ మైనార్టీ బాలుర పాఠశాలలో జహీరాబాద్ కు చెందిన మొహమ్మద్ ఖాజా పాషా, అబ్దుల్ సమద్, ఎయంసి డైరెక్టర్ మొహమ్మద్



అఖీల్ అహ్మద్, మొహమ్మద్ గౌస్ విద్యార్థులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ జె. రాములు, కే.ఎస్. జమీల్, ప్రమోద్, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి అమరుడు
# దొడ్డికొమురయ్య 97వ జయంతి

**వెలుతురు నారాయణఖేడ్ ఏప్రిల్ 03:**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో దొడ్డికొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఇ కార్యక్రమం లో తాలూకా కుర్మా సంగం ఉపాధ్యాక్సులు మల్గొండ,



తాలూకా కుర్మా సంగం యువత అధ్యక్షులు లొండే నర్సింలు, మనూర్ మండలం అధ్యక్షులు మల్లేష్, నాగల్గిద్దా మండలం కుర్మా సంగం అధ్యక్సులు శ్రవణ్, నాగల్గిద్దా మండలం కుర్మా సంగం యువత అధ్యక్షులు భీమన్నా, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన
# మంత్రి పొన్నం ప్రభాకర్...

**చిగురుమామిడి, వెలుతురు, ఏప్రిల్ 03:**
మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్టు ప్రశాంత్-రచన ల వివాహం ఇటీవల జరుగగా, మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరు కాలేక పోయారు. బుధవారం స్వయంగా మండలంలోని గాగిరెడ్డి



పల్లిలో గల వారి ఇంటికి వెల్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. వారివెంట జడ్పీటీసీ గీకురు రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చీటిమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, ఇందుర్తి మత్స్య సహకార సంఘం అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, గాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు నారాల రాజయ్య, గ్రామ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అన్ని వర్గాల ప్రజల మేలు కోసం కొట్లాడే ఫైటర్...
# ఎంపీ బండి సంజయ్ కుమార్

**దీక్షలను రాజకీయాలకు వాడుకున్న చరిత్ర బిఆర్ఎస్‌దే**

**ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన బిఆర్ఎస్ నేతల బుద్ధి మారడం లేదు..**

**నాడు మేయర్ గా చేసిన రవీందర్ సింగ్ కరీంనగర్ ను ఏం ఉద్ధరించారు...?**

**బిఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ .. ఆ పార్టీ గెలుస్తుందని రవీందర్ సింగ్ వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదం..**

**భవిష్యత్తులో గల్లీలో .. ఢిల్లీలో .. బిఆర్ఎస్ ఉండదనే భావనతో ఆ పార్టీ క్యాడర్ ఇతర పార్టీలకు వలస పోతున్నారు..**

**బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే వృధా అనే భావన ప్రజల్లో ఉంది..**

**కాంగ్రెస్ ప్రభుత్వ రైతు భరోసా హామీ.. 2లక్షలరైతు రుణమాఫీ ఏమైంది..?**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ బొంతల కళ్యాణ్ చంద్ర వ్యాఖ్యలు...**

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 03:**
బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ అన్ని వర్గాల మేలు కోసం కొట్లాడే ఫైటర్ అని, దొంగ దీక్షలు , రాజకీయ అవసరాల కోసం దీక్షలు చేసిన చరిత్ర బిఆర్ఎస్ కు ఉంది కాబట్టే ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని, అయినా కూడా బి ఆర్ ఎస్ నేతల బుద్ధి మారడం లేదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ బొంతల కళ్యాణ్ చంద్ర విమర్శించారు. బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ మేయర్ గా పనిచేసిన రవీందర్ సింగ్ ముందు కరీంనగర్ పట్టణాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారో.. నాడు మేయర్ గా ఉంది ఏమి ఉద్ధరించారో చెప్తే బాగుంటుందన్నారు. పట్టణ ప్రజలకు మంచి నీటి అవసరాలు




కోసం ఎంపీ బండి సంజయ్ ఏనాడూ మాట్లాడలేదని రవీందర్ సింగ్ వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుపడాలన్నారు. మేయర్ గా పనిచేసి, అధికారం లో ఉండి రవీందర్ సింగ్ కనీసం పట్టణ ప్రజలకు మంచినీళ్లు కూడా ఇప్పించలేకపోయారని ఆయన మాటలలే స్పష్టం చేస్తున్నాయన్నారు. జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని రవీందర్ సింగ్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీగా మారిందని, ఆ పార్టీలోనే నాయకులంతా ఇతర పార్టీలోకి వలస పోతున్నారని, రోజు రోజుకి బిఆర్ఎస్ ఖాళీ అవుతుందని, గల్లీలో, ఢిల్లీలో ఉండని పార్టీకి ఓటుకు ఎందుకు వేయాలనే భావన ప్రజల్లో ఉందని, బి ఆర్ ఎస్ కు ఓటు వేస్తే వృధా అనే పరిస్థితి ఉందన్నారు. బిఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉన్న సమయంలో ప్రజల కోసం పనిచేయకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేశారని, అలాంటి నాయకులకు ఎంపీ బండి సంజయ్ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ఎంపీ బండి సంజయ్ కుమార్ గతంలోరాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసిన సమయంలో రైతులు, ఉద్యోగులు, ఆర్టీసీ కార్మికులు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం, వారందరి మేలు కోసం కొట్లాడిన చరిత్ర బండి సంజయ్ కి ఉందన్నారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో వేలకోట్ల అభివృద్ధి పనులు బండి సంజయ్ కుమార్ చేయించారన్నారు . కొంతమంది రైతు ఉద్యమ ముసుగులో చేస్తున్న రాజకీయాల ఏంటో దేశ ప్రజలందరికీ అర్థమైందన్నారు. రైతుల మేలు కోసం తీసుకువచ్చిన రైతు చట్టాలు ను స్వాగతించకుండా , అనవసర రాద్ధాంతం చేసి కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని వెనక్కి తీసుకున్నందుకు అనవసర వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. అలాగే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలలో రైతులకు ఇచ్చిన గ్యారంటీ లను ఎందుకు విస్మరించిందో స్పష్టం చేయాలన్నారు. రైతు భరోసా కింద ఎకరాకు 15000, కౌలు రైతులకు 12000 పెట్టుబడి సాయం, రెండు లక్షల రుణమాఫీ నీ ఎందుకు అమలు చేయడం లేదన్నారు. సాగునీలు లేక పంటను కాపాడుకోవడానికి అన్నదాతలు అరగోస పడుతున్నారని, తీవ్ర సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ సర్కార్ రైతుల పట్ల కనికరం లేకుండా ఉందని, ఇచ్చిన హామీలను కూడా నిలుపుకోలేక రైతులను మోసం చేస్తుందన్నారు.





## బాష్యం బ్లూమ్స్ పాఠశాల ముందు
# విద్యార్థుల తల్లిదండ్రుల ధర్నా

**ఇష్టా రీతిగా పీజులు వసులు**

**విద్యా హక్కు చట్టానికి తూట్లు**

**లబోదిబోమంటున్నా తల్లిదండ్రులు**

**నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్న విద్యా శాఖ అధికారులు**

**వెలుతురు, ఎల్బీనగర్ ఏప్రిల్ 03:**
రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ బాష్యం బ్లూమ్స్ ప్రవేట్ కార్పొరేట్ విద్యా సంస్థ రోజురోజుకి అధిక పీజుల దోపిడీకి అడ్డు అదుపులేకుండా పోతుందని వ్యాపార ధోరణితో సిబ్బంది అధిక పీజులను చెల్లించాలని పలుమార్లు విద్యార్థుల తల్లిదండ్రులను వేదించడంతో విసిగిపోయిన తల్లిదండ్రులు బుధవారం పాఠశాల ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్బంగా తల్లి దండ్రులు మాట్లాడుతూ పీజుల పేరుతో పదే పదే ఫోన్ లు చేసి ముందే పీజులు చెల్లించాలని వేధింపులకు గురిచేస్తున్నారని, పీజు కట్టకుంటే ఎక్జామ్ రాయనివ్వడం లేదని తెలిపారు. విద్యా సంవత్సరం మొదలైతే చాలు తల్లిదండ్రులు భయపడే పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు. త్వరలోనే పై అధికారులకు పిర్యాదు చేస్తామని తల్లిదండ్రులు పేర్కొన్నారు. ప్రవేట్ విద్య సంస్థ లు ఇష్టా రీతిన పీజులను వసూళ్ళు చేస్తున్నాయని, ఎంతో కస్టపడి సంపాదించినదంతా వెత్తున్నాయి. యాదేచ్ఛగా దోపిడీకి పాల్పడుతున్న పట్టించుకునే వారే కరువయ్యారు. దింట్లో ప్రవేట్ పాఠశాలలు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా మారింది.

నోటీసు బోర్డుపై పాఠశాల పీజుతో పాటు పరీక్ష పీజులను ప్రదర్శించాల్సి ఉన్నా కానీ అది అమలుకావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉత్తర్వులు, ఆదేశాలను విద్యా హక్కు చట్టాన్ని ప్రవేట్ పాఠశాలలు అమలు చేసేలా అధి కారులు చర్యలు తీసుకోవాలని, అదే విధంగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లి దండ్రులు కోరుతున్నారు. పై విషయంపై సంబంధిత అధికారి పాఠశాలకి సంబందించిన అన్ని





యాజమాన్యం వ్యవహారిస్తుండడంతో సామాన్యుడికి ఉన్నత విద్య అందని ద్రాక్షల మారుతుందని, నాణ్యమైన విద్యను అందించడంలో విఫలమయ్యారని, అంతే కాకుండా 25శాతం అధిక పీజులను పెంచారాని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. హయత్ నగర్ లోని బాష్యం బ్లూమ్స్ పాఠశాల పిల్లల చదువులకే కర్చవుతుండడంతో పేద, మధ్య తరగతి వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుంది, ప్రవేట్ విద్య సంస్థల్లో చదివించాలంటేనే జంకుతున్నారు. ప్రవేట్ విద్యా సంస్థల విద్యా దోపిడీని నియంత్రించడంలో ప్రభుత్వం, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ప్రజల్లో విమర్శలు వెలు అనుమతుల వివరాలు, పీజుల వివరాలు 25శాతం ఉచిత సీట్ల వివరాలు తెలపాలని నిబంధనలకు లోబడి నడుచు కోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**కొల్చారం 3 ఏప్రిల్ 2024**
**(వెలుతురు న్యూస్):**
కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చు కున్నారు. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, చిలుముల సుహాసినిరెడ్డి గార్ల ప్రోత్సాహంతో నాయిని జలాల్పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్న రాయన్న, నాయిని వెంకట్ నర్సింలు, కొప్పుల విట్టల్, దేవి సింగ్ నాయక్, శంకర్ నాయక్, సుమన్ నాయక్, ఎం. జలాల్పూర్ బి.ఆర్.ఎస్ గ్రామాధ్యక్షుడు దాసు రాములు, తదితరులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.


ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, వజ్రాల చంద్ర శేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి, జలాల్పూర్ మాజీ ఉపసర్పంచ్ గొల్ల పాండు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌కు భారీ షాక్..

### కుటుంబ సమ్మేతంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన న్యాల్కల్ ఎంపీపీ అంజమ్మ

### త్వరలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నేతలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు : న్యాల్కల్ ఎంపీపీ, యెన్. అంజమ్మ



**జహీరాబాద్, 03 ఏప్రిల్, వెలుతురు:**
రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్కల్ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీకి చెందిన అంజమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితోపాటు వారి కుమారుడు రత్నం, మండలం లోని గంగ్వార్ గ్రామ వార్డు సభ్యులు నగేష్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు వాగ్దానాల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లుగా ఎంపీపీ అంజమ్మ మంత్రి దామోదర్ రాజనర్సింహకి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.

మెదక్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని వివిధ నియోజకవర్గాల్లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలబోతుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల కార్యకర్తలందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

న్యాల్కల్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన పలువురు ముఖ్య నేతలు పెద్ద ఎత్తున రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఎంపీపీ అంజమ్మ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ మంత్రి చంద్రశేఖర్, న్యాల్కల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. శ్రీనివాస్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.





# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు...

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

**శేర్లింగంపల్లి వెలుతురు:**
పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేపట్టే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. బుధవారం జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని మాదాపూర్ డివిజన్ ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ శాఖల ప్రధాన సలహాదారులు జనాబ్ ముహమ్మద్ అలీ షబ్బీర్, చేవెళ్ల ఎంపీ డాక్టర్.జి.రంజిత్‌రెడ్డి, ఎంబీసి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ జనాబ్ ఎం.ఏ ఫాహీం, తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్, ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఖర్జూరా పండ్లను తినిపించి ఉపవాస దీక్షలను విరమింపజేశారు. అనంతరం నేతలంతా కలిసి సహపంక్తిలో వారితో కలిసి భోజనం స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధులు మాట్లాడుతూ
40 రోజుల పాటు అతి పవిత్రమైన ఉపవాస దీక్షలతో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసుకోడం అభినందనీయం అని అన్నారు. ఇఫ్తార్ విందుల ఏర్పాటు వల్ల మత సామరస్యం పెంపొందడం తో పాటు దైవ చింతన, ప్రార్థనల పట్ల ఆసక్తి కలుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నేడు మత సామరస్యానికి, గంగా జమున తహజీబ్‌కు వేదికగా నిలిచిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. సర్వ మతాల సంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తోందని, ముస్లిం మైనారిటీల అభివృద్ధి సంక్షేమం కోసం పలు పథకాలను సీఎం రేవంత్ రెడ్డి అమలుపరుస్తున్నట్లు తెలిపారు. లౌకికవాదాన్ని కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# భూమిలోకి అక్రమంగా ప్రవేశించి ఫెన్సింగ్ రాతి కడీలు తొలగించిన ఐదుమంది సభ్యులపై కేసు నమోదు

**జహీరాబాద్, 03 ఏప్రిల్, వెలుతురు:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం గోవింధ్ పూర్ గ్రామంలో పీపుల్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ వారు సర్వేనెంబర్ 112 గోవింధ్ పూర్ గ్రామ శివారులో 219 ఏకరాల భూమిలోకి అక్రమంగా ప్రవేశించి ఫెన్సింగ్ రాతి కడీలు తొలగించిన ఐదుమంది సభ్యులపై కేసు నమోదు చేసినట్టు చిరాగ్ పల్లీ ఎస్ఐ నరేష్ తెలిపారు. వారు తెలిపిన కథనం ప్రకారం....జహీరాబాద్ మండలం గోవింధ్ పూర్ గ్రామంలో పీపుల్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ వారు సర్వేనెంబర్ 112 గోవింధ్ పూర్ గ్రామ శివారులో 219 ఏకరాల భూమిని పీపుల్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ వారు సర్వేనెంబర్ 112 గోవింధ్ పూర్ గ్రామ శివారులో 219 ఏకరాల భూమిని 2019 లో ట్రస్ట్ పేరున కొనుగోలు చేశారు. ఈ భూమి పొజిషన్ కోసం ఆర్డీవో కు దరఖాస్తు చేసుకున్నారు. సర్వేయర్ జహీరాబాద్ మండలం గోవింధ్ పూర్ గ్రామంలో పీపుల్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ వారు సర్వేనెంబర్ 112 గోవింధ్ పూర్ గ్రామ శివారులో 219 ఏకరాల భూమిని చుట్టుపక్కల భూములు గలవారికి ముందస్తుగా నోటీసులు ఇచ్చి సర్వే నిర్వహించి హద్దులు పంచనామాచేసి కొలతలతో గల చిత్రపటాన్ని ఇచ్చినారు. దాని ప్రకారం పీపుల్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ వారు వారీ హద్దుల మేరకు కడిలు పాతి ఫెన్సింగ్ వేశారు. తరువాత కమల్ కిషోర్ అతని అనుచరులు రవి పల్లోడే, ప్రేమ్ సింగ్, ఫుల్ సింగ్, రతన్ సరడ వీరందరూ కలిసి నెంబర్ ప్లేట్ లేని జెసిబి సహాయంతో పీపుల్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ భూమిలో అక్రమంగా ప్రవేశించి 16 ఎకరాల భూమి మాకు వస్తుంది అని ఆదివారం రోజున ఉదయం 11:00 లకి మేము పాతిన కడిలను ఫెన్సింగ్ ను ద్వసం చేసి 240 కడిలను ద్వసం చేసినారు. వాటి విలువ సుమారుగా 5 లక్షల వరకు ఉంటుంది. అట్టి సమయంలో మా మా ట్రస్ట్ సభ్యులైన గంగారాం శివారెడ్డి అడ్డం వెళ్లగా దుర్భాషలాడుతూ చంపేస్తామని బెదిరించారని బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినామని చిరాగ్ పల్లీ ఎస్ఐ నరేష్ తెలిపారు.





# ప్రధానమంత్రి బీమా చెక్కుల పంపిణీ

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ నారాయణపూర్ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి బీమా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన వివిధ గ్రామాలకు చెందిన గుడిపాటి అరుణ, బొంత అశోక్, మార్ల కిష్టయ్య బ్యాంకులో భీమా కట్టి మరణించారు. నామినిగా ఉన్న కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రెండు లక్షల బీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ కె హర్షవర్ధన్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్, అకౌంటెంట్, క్యాషియర్, బ్యాంకు మిత్ర, ఖాతాదారులు హాజరయ్యారు.

# రైతాంగ సాయుధ పోరాట అమరుడు కొమురయ్య..

### దొడ్డి కొమురయ్య 97వ జయంతి వేడుకలు

**నారాయణపూర్,వెలుతురు న్యూస్:**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలం కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య కురుమ 97వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి



ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక రైతాంగ సాహిత పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు....ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోడూరు అశోక్ కురుమ, ఉపాధ్యక్షులు బర్ల నరసింహ కురుమ, సలహాదారులు నీళ్ల జంగయ్య కురుమ,చెరుకుపల్లి సత్తయ్య కురుమ తదితరులు పాల్గొన్నారు.

# భరతమాత వీరపుత్రుడు ఛత్రపతి శివరాజ్ మహారాజ్ వర్ధంతి

**వెలుతురు న్యూస్ రామన్నపేట యాదాద్రి జిల్లా:**
రామన్నపేట మండలం కొమ్మాయగూడెం గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి సత్కరించడం జరిగింది. ఆరే సంగ%శీ%



అధ్యక్షుడు గడ్డ ప్రభాకర్ మాట్లాడుతూ పశ్చిమ భారతదేశ నా మరాఠీ సామ్రాజ్యాన్ని నెలగోల్పి మొగల్ చక్రవర్తులను ఎదురించి తన రాజ్యాన్ని నెలకొల్పడానికి తన జీవితాంతం ప్రజా సేయకై ఎన్నో గొప్ప, గొప్ప నిర్ణయాలు తీసుకొని అందరివాడు అయినాడు. అని అన్నారు. అదే విధంగా మరాటి సామ్రాజ్యాన్ని సాపికుల్లో చత్రపతి శివాజీ అగ్ర గన్యుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర సంఘం గౌర అధ్యక్షులు మోటే రవీందర్, మోటి మారయ్య, కార్యదర్శి మోటే నరేష్, ఉపాధ్యక్షులు కోణాల మల్లేష్, కోశాధికారి మోటరాజు, మోటే శీను, కోణాల మధు, సాపిడి నరసింహ, మోట శివ, చీమలపాటి సాయి, గడ్డ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నాయకుల చేతుల మీదుగా నూతన వధువుకు పుస్తే,మట్టెలు అందజేత

**కొల్చారం 3 ఏప్రిల్ 2024 (వెలుతురు న్యూస్):**
బిజెపి రాష్ట్ర నాయకుడు, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు రఘువీర రెడ్డి సహకారంతో కొల్చారం మండల బిజెపి నాయ కులు కొల్చారం గ్రామానికి చెందిన పేదింటి ఆడపడుచయిన చింతల లక్ష్మీ, కిష్టయ్య దంపతుల కుమార్తె శివాని వివాహానికి బుధవారం పుస్తే, మట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమం లో కోల్చారం బీజేపీ భూత్ అధ్యక్షులు తమ్మలి సంతోష్ కుమార్, అనిల్ కుమార్, బిజెపి ఉప అధ్యక్షుడు రాజుగారి కృష్ణ, బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జ్ చింతల యాదగిరి, బిజెపి నాయకులు తమ్మలి నవీన్, చింతల మల్లేశం, బుడాల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాహార్తి తీర్చేందుకు నీటి కుండలు ఏర్పాటు

**- కమీషనర్ సత్య నారయణ రెడ్డి**

**తుర్కయాంజల్, వెలుతురు:**
వేసవిలో వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తుర్కయాంజల్ మున్సిపాలిటీ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవిలో వీధి కుక్కలు డీహైడ్రేషన్‌కు గురై చికాకుతో కరిచే ప్రమాదం ఉందన్నారు. వీధి కుక్కల దాహార్తిని తీర్చేం దుకు ప్రత్యేకంగా కుండలను తెప్పించి నీటిని కుక్కల కోసం ఉంచామన్నారు. వీధి కుక్కల నియంత్రణకు వ్యాక్సినేషన్, స్టీరిలైజేషన్ మాత్రమే పరిష్కారమని తెలిపారు. బ్లూక్రాస్ స్వచ్ఛంద సంస్థతో ఎం ఓ యూ కుదుర్చుకొని 1200 కుక్కలకు వ్యాక్సినేషన్, స్టీరిలైజేషన్ చేసినట్లు తెలిపారు. ప్రజలు వీధి కుక్కలతో




జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు కుక్కలను కొట్టడం, హింసించడం చేయవద్దన్నారు.
ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్ పెక్టర్ ప్రవీణ్ కుమార్, నాగేష్, ఈ ఈ హరీష్, జవాన్లు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి మున్సిపల్ బిజెపి పార్టీ ఇన్చార్జిగా వాసుదేవ్ కన్నా నియామకం

**శంకర్‌పల్లి: ఏప్రిల్ 03 (వెలుతురు):**
శంకర్‌పల్లి మున్సిపల్ బిజెపి పార్టీ ఇన్చార్జిగా బుధవారం వాసుదేవ్ కన్నా నియామకం అయ్యారు. రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి చేతుల మీదుగా వాసుదేవ్ కన్నా నియామక పత్రం





అందుకున్నారు.
అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని వాసుదేవ్ కన్నా మర్యాదపూర్వకంగా కలిశారు. వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ వారికి కచ్చితంగా పదవులు ఉంటాయని తెలిపారు. చేవెళ్ల గడ్డపై కాషాయ జెండా ఎగరవేయాలని, బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి రెండోసారి పార్లమెంటుకు పంపాలని సూచించారు.
వాసుదేవ్ కన్నా మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవిని కట్టబెట్టిన జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, సీనియర్ నాయకులు అంజన్ కుమార్ గౌడ్, అసెంబ్లీ ఇన్చార్జి ప్రతాపరెడ్డి, మండల, మున్సిపల్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, రాములు గౌడ్, సింగాపురం రమేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## తూప్రాన్ శ్రీ చైతన్య పాఠశాలలో ఫ్యామిలీ ఫెస్ట్

**తూప్రాన్ వెలుతురు ఏప్రిల్, 03:**
సమాజంలో అంతరించి పోతున్న నైతిక విలువలు కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించడం తో పాటు నైతిక విలువలు పెంపొందించే విధంగా పలు అంశాలను పరిగణనలోకి తీసుకుని సాంస్కృతిక ఆద్యంతం ఆసక్తికరంగా ఉద్విగ్న భరితంగా కార్యక్రమాలు తూప్రాన్ శ్రీ చైతన్య పాఠశాల






విద్యార్థులు నిర్వహించడం జరిగింది. కుటుంబం యొక్క గొప్ప తనము, చిన్న వారు పెద్దలను గౌరవించడం, ప్రేమ, ఆప్యాయతలు, అనురాగాలు, సంబంధ బాంధవ్యాలు వాటి విలువలు కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించడం వల్ల జీవితంలో మరపురాని అనుభూతి కలుగుతుందని తల్లి దండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. జీవితంలో కోల్పోయిన విలువలు తిరిగి సంపాదించాలనే తపన మనిషి రూపంలో విద్యార్థులు తమ కళ్ళు తెరిపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి జోన్ ఏ.జీ.ఎం రమణరావు, జోనల్ కో ఆర్డినేటర్ జైపాల్ రెడ్డి, పాఠశాల ప్రిన్స్ పాల్ రామకృష్ణారావు, డీన్ నవీన్, సి ఇంఛార్జి అశోక్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మనం ఏ ఒక్కరినో ఎన్నుకోవడం లేదు

### వ్యవస్థలో కొందరిని ఎన్నుకుంటాం

### కూటమి నిర్ణయించే నేతనే ప్రధానిగా ఉంటారు

### మోడీకి ప్రత్యమ్నాయంపై శశిథరూర్ దాటవేత జవాబు

**తిరువనంతపురం,ఏప్రిల్3(వెలుతురు న్యూస్):**
దేశంలో లోక్‌సభ ఎన్నికల హాడావిడి మొదలైంది. ఏప్రిల్ 19న మొదటి దశ పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారం ప్రారంభించారు. ఈ క్రమంలోనే కేరళ నుంచి మూడుసార్లు ఎంపీగా గెలిచిన తిరువనంతపురం కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోమారు అదృష్టం పరీక్షించుకోబోతున్నారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ.. కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ ప్రచారంలో బిజీగా ఉన్నారు. తాజాగా ఆయనకు విలేకరుల నుంచి ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. ఈ దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ప్రత్యామ్నాయంగా భావిస్తున్న వ్యక్తి ఎవరో చెప్పాలంటూ జర్నలిస్టులు ఆయన్ను అడిగారు. దీనికి థరూర్ తనదైన శైలిలో బదులిచ్చారు. పార్లమెంటరీ వ్యవస్థలో ఈ ప్రశ్న అసంబద్ధమైనది. అధ్యక్ష వ్యవస్థల్లో మాదిరిగా మనం ఒక వ్యక్తిని ఎన్నుకోవడం లేదు. మన దేశ బహుళత్వం, వైవిధ్యం, సమ్మిళిత వృద్ధిని సంరక్షించడం కోసం రూపొందించిన విధివిధానాలను పాటించే పార్టీ లేదా సంకీర్ణ కూటమిని ఎన్నుకుంటాం.



ఇక్కడ ప్రధాని మోదీకి ప్రత్యామ్నాయం ఎవరంటే.. వ్యక్తిగత అహాన్ని పక్కనబెట్టి ప్రజల సమస్యలపై పోరాడే అనుభవజ్ఞులైన, సమర్థులైన నాయకుల బృందమే. అందులో నుంచి ఎవరిని ప్రధానిగా ఎన్నుకోవాలన్నది తర్వాతి విషయం. మన ప్రజాస్వామ్యాన్ని, భిన్నత్వాన్ని పరిరక్షించడమే ప్రథమ ప్రాధాన్యం అని శశిథరూర్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. కేరళలోని తిరువనంతపురం నుంచి మూడుసార్లు ఎంపీగా గెలుపొందిన శశిథరూర్.. తాజా ఎన్నికల్లో మరోసారి అక్కడి నుంచే బరిలోకి దిగారు. ఆయనపై భాజపా నుంచి కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ పోటీ చేస్తున్నారు. వామపక్షాల నుంచి పన్నియన్ రవీంద్రన్ బరిలో ఉన్నారు. దీంతో ఈ త్రిముఖ పోరు ఆసక్తికరంగా మారింది. రెండో దశలో భాగంగా ఏప్రిల్ 26న ఈ లోక్‌సభ నియోజక వర్గానికి పోలింగ్ జరగనుంది. పార్లమెంటరీ వ్యవస్థలో ప్రధాని నరేంద్ర మోదీ స్థానంలో ఎవరు ఉండాలనే ప్రశ్న అసంబద్ధమైనదని అన్నారు. అధ్యక్ష వ్యవస్థలో మాదిరిగా మనం ఎన్నుకోవడం లేదన్నారు. మేము ఏ ఒక్కరినీ ఎన్నుకోవడం లేదని, పార్టీని లేదా పార్టీల కూటమిని ఎన్నుకుంటామని ఆయన చెప్పారు.

## దేశంలో మోడీ నియంతృత్వాన్ని అడ్డుకుందాం

### వరంగల్‌లో కడియం కావ్యకు మద్దతు ఇవ్వండి

### సీపీఐ నాయకులను కోరిన రేవూరి, కడియం శ్రీహరి

**హనుమకొండ,ఏప్రిల్3(వెలుతురు న్యూస్):**
దేశంలో రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ, ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తూ నియంతృత్వ పాలనను కొనసాగించిన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి హనుమ కొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయానికి విచ్చేసి ఇండియా కూటమిలో ఉన్న సీపీఐ మద్దతు కోరుతూ సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులను కలిశారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత గత పదేళ్లలో దేశ ఆర్థిక వనరులను కార్పొరేట్, పెట్టు బడి దారులకు దోచి పెట్టడమే పనిగా ప్రయోజనాల కోసం పోరాడకుండా బీజేపీకి ఏజెంట్‌గా మారి మాదిగలకు ద్రోహం చేయాలని చూస్తున్నాడని విమర్శించారు. దళితులు, మైనార్టీలపై దాడులు చేసే బీజేపీకి వంత పాడుతూ మతతత్వ వాదాన్ని పెంచుతున్నాడని అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ నాయకులు కూడా బీజేపీ కే పరోక్షంగా మద్దతు తెలుపుతూ కడియం పై విమర్శిస్తున్నారని అన్నారు. అలాగే రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని, కేసీఆర్ పైత్యం వల్లే కాళేశ్వరం రీడిజైనింగ్ జరిగి పనికి రాకుండా పోయిందని అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ముందుకు సాగుతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు తెలిపారు. బీజేపీ పాలనలో గడిచిన పదేళ్లలో పెట్రోల్, డీజిల్, గ్యాస్




పెట్టుకున్నారని, హిందూత్వ వాదం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని అన్నారు. తమ మాట వినని వారిపై సీబీఐ, ఈడీ, ఐటీ లాంటి సంస్థలను ప్రయోగిస్తూ ప్రశ్నించే గొంతులు లేకుండా చేస్తున్నారని, మరోవైపు దళితులు, మైనారిటీ వర్గాలపై దాడులు పెరిగాయని అన్నారు. ఈ క్రమంలోనే దేశంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎంలతో సహా ప్రాంతీయ పార్టీలతో కలిసి ఇండియా కూటమిగా ఏర్పడడం జరిగిందన్నారు. ఈ రోజు కూటమి అభ్యర్థిగా కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న విద్యావంతురాలు కడియం కావ్యకు మద్దతు కోసం సీపీఐ, సీపీఎం నాయకులను కోరడం జరుగుతున్నదని చెప్పారు. కడియం శ్రీహరి ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ రాజకీయ నాయకులుగా ఎమ్మెల్యే, ఎంపీ, డిప్యూటీ సీఎం గా పని చేశారని, కొందరు స్వార్థ పరులే ఆయనపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. మంద క్రిష్ణ లాంటి వ్యక్తి తన వర్గ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్య ప్రజల జీవితాలపై పెనుభారం మోపారని అన్నారు. తమ ప్రధాన లక్ష్యం బీజేపీ ఓటమే నని బీజేపీకి వంత పాడుతున్న బీఆర్ఎస్ ను కూడా పార్లమెంటు ఎన్నికలలో ఓడిస్తామని అన్నారు. ఇండియా కూటమి అభ్యర్థిగా కడియం కావ్య గెలిస్తేనే విభజన హామీలైన బయ్యారం ఉక్కు, కాజీపేట రైల్వే పరిశ్రమలు సాధ్యమని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి,ఎన్. జ్యోతి,మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కార్యదర్శులు కర్రె బిక్షపతి, మేకల రవి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, నాయకులు పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, షేక్ బాష్ మియా, పి. సుగుణమ్మ, తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, బీఆర్ లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## హుండీలో చేయిపెట్టి దొరికిపోయాడు

### దొంగతనం చేస్తూ పట్టుబడ్డ దొంగ ఉద్యోగి

**కామారెడ్డి,ఏప్రిల్3(వెలుతురు న్యూస్):**
పనిచేస్తున్న గుడిలోనే దొంగతనం చేయాలనుకున్న వ్యక్తి. దురదృష్టవశాత్తు దొరికిపోయాడు. దొంగతనం చేస్తుండగా హుండీలో చెయ్యి ఇరుక్కుపోవడంతో దొరికిపోయాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలంలో జరిగింది. మండలంలోని రామేశ్వర పల్లిలో ఉన్న మాసుపల్లి పోచమ్మ ఆలయంలో సురేశ్ అనే వ్యక్తి పనిచేస్తున్నాడు. అతను హుండీలో ఉన్న డబ్బును ఎత్తుకెళ్లాలని దురాలోచన చేశాడు. మంగళ వారం రాత్రి ఆలయంలోకి ప్రవేశించాడు. హుండీ పైభాగాన్ని ధ్వంసం చేసి అందులోనుంచి డబ్బును బయటకు తీయడానికి ప్రయత్నించాడు. అయితే చెయ్యి అందులో ఇరుక్కుపోవడంతో తీయడానికి శ్రమించాడు. ఎంతకూ అది బయటకు రాకపోవడంతో అలాగే ఉండిపోయాడు. ఉదయం అతడిని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కట్టర్ సహాయంతో హుండీని కత్తిరించి చెయ్యిని బయటకు తీశారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకున్నారు.

## పెండింగ్ పాలబిల్లులు చెల్లించాలి

### కోటగిరిలో రైతుల రాస్తారోకో

**నిజామాబాద్,ఏప్రిల్3(వెలుతురు న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం పాలబిల్లులు చెల్లించడం లేదంటూ నిరసన వ్యక్తమవు తున్నది. గత మూడు నెలల నుంచి పాడి రైతులకు విజయ డెయిరీ బిల్లులు చెల్లించడం లేదంటూ నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి మండల కేంద్రంలో బోధన్ -బాన్సువాడ రహదారిపై రైతులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుబంధంగా నడుస్తున్న విజయ డెయిరీ గతంలో ఎప్పుడు బిల్లులు చెల్లింపు విషయంలో ఇంత జాప్యం జరగలేదన్నారు. సకాలంలో డబ్బులు అందాయని రైతులు గుర్తు చేశారు. నెలనెలా డబ్బులు చెల్లించకపోవడంతో ఈఎంఐలు కట్టుకోవడానికి పాడి బర్ల పోషణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైదులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు అధికారు లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపో యారు. బిల్లులు చెల్లించేంతవరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతుల ఆందోళనతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## 108 వాహనంలో గర్భిణి డెలివరీ

### సాయం చేసిన సిబ్బంది..తల్లీబిడ్డా క్షేమం

**పెద్దపల్లి,ఏప్రిల్3(వెలుతురు న్యూస్):** పురిటినొప్పులతో ఉన్న గర్భిణిని దవాఖానకు తరలిస్తుండగా 108 వాహనంలోనే ప్రసవించింది. 108 సిబ్బంది ఆమెకు ప్రసవంచేసి..తల్లి, బిడ్డను కాపాడారు. ఈ సంఘటన పెద్దపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. ధర్మారం మండలం శాయంపేట గ్రామానికి చెందిన మైస సోనియా(24) పురిటి నొప్పులతో బాధపడుతూ రాత్రి 9గంటలకు మేడారం ప్రభుత్వ దవాఖానలో చేరింది. అక్కడ డెలివరీ కాకపోవడంతో తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. మేడారం నుంచి పెద్దపల్లి జిల్లా మాతా శిశు దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో అంబులెన్స్‌లో నొప్పులు అధికమయ్యాయి. వెంటనే 108 సిబ్బంది ఈఆర్సీపీ డాక్టర్ సూచన మేరకు అంబులెన్స్‌లోనే డెలివరీ చేశారు. సోనియా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. వీరిని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు దవాఖానకు తరలించారు. తల్లి, బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు. కాగా, 108 సిబ్బందికి సోనియా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రేన్ వైర్ తెగిపడి వ్యక్తి మృతి

**మహబూబాబాద్,ఏప్రిల్3(వెలుతురు న్యూస్):**
మహబూబాబాద్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. క్రేన్ వైర్ తెగి పూడిక మట్టి మీదపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన నర్సింహులపేట మండలం నరసింహపురం బంజర గ్రామ పంచాయతీ పరిధిలోని పత్ని తండాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తండాలోని ఓ వ్యవసాయ బావిలో పూడిక తీస్తుండగా క్రేన్ వైరు తాడు తెగి పూడిక మట్టి మీద గుగులోతు రవి (40 ) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. రవి మృతితో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

# ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప

ఓం శ్రీ సత్యనారాయణ స్వామి నమ:




గణపతి





సుబ్రమణ్యస్వామి



నమో పార్వతి పతయే నమ:



శ్లో॥ ఓంకార మంత్ర సంయుక్తం, నిత్యం ధ్యాయంతి యోగిన: కామదం మోక్షదం తస్మై ఓంకారాయ నమో నమ: ॥

## శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో

గణపతి, సుబ్రమణ్యస్వామి , పార్వతి పరమేశ్వరులు,సత్యనారాయణ స్వామి , అభయాంజనేయ స్వామి , నవగ్రహాలు

# విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వాన పత్రిక

అభయ ఆంజనేయ



నవగ్రహాలు



స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉత్తరాయన
ఫాల్గుణ మాస బహుళ సప్తమి
తేది 01-04-2024 నుండి 04-04-2024 వరకు

## కార్యక్రమములు

01.04.2024 సా॥ 4.30 ని॥లకు గణపతి పూజ, విగ్రహాముల ఊరేగింపు.

02.04.2024 ఉ॥ 8.00 గం॥లకు గణపతి పూజ , పుణ్యాహవాచనం, రక్షా బంధన అఖండ దీపారాధన, ఋత్విక్ వరణ అంకురారోపణ, యాగశాల ప్రవేశం, యోగిని వాస్తూ క్షేత్రపాలక నవగ్రహా సర్వతో భద్ర మండప అవాహన షోడశ ఉపచార పూజలు జలాధివాసం, అగ్ని ప్రతిష్ఠ, అనంతరం అన్న ప్రసాదాన వితరణ.
సా॥ 5. 00 గం॥ లకు మండప పూజలు , ప్రతిష్ఠ , విగ్రహాలకు క్షీరాధివాసం, ఆవాహిత దేవత హోమాలు.
రాత్రి 08.00 గం॥ లకు తీర్ధ ప్రసాదాల వితరణ.

03.04.2024 ఉ॥ 8.00 గం॥లకు అవాహిత దేవతా మండప పూజలు, మూలమంత్ర హోమాలు , ధాన్యాధివాసం.
మం॥ 12.30 ని॥ లకు అన్న ప్రసాదాల కార్యక్రమం. సా॥ 5. 00 గం॥ లకు మండప పూజలు , ఆవాహిత దేవత హోమము, ప్రతిష్ఠ మూర్తులకు ఫల, పుష్ప, శయ్యాధివాసం, చతుర్వేద స్వస్తి.
రాత్రి 08.00 గం॥ లకు తీర్ధ ప్రసాదాల వితరణ.

04.04.2024 ఉ॥ 6.00 గం॥లకు ప్రాత: కాల పూజలు , ఉ॥ 7.47 ని॥లకు యంత్ర ప్రతిష్ఠ, విగ్రహా ప్రతిష్ఠ, అనంతరం పూర్ణాహుతి, బలిహరణ కుంభ నివేదన , విగ్రహాలకు నెత్రోన్మీమిళనం, అనంతరం ,

**పార్వతి పరమేశ్వర, రమా సహిత సత్యనారాయణ స్వామి వార్ల శాంతి కళ్యాణం, బ్రహ్మాణ ఆశీర్వచనము.**

బ్రహ్మ శ్రీ వేద మూర్తులు లోక శ్రీకాంత్ శర్మ గారి ఆధ్వర్యంలో జరుపబడును.

**ముఖ్యగమనిక :**
విరాళాలు సమర్పించు భక్తులు
దేవాలయం వద్ద
సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

**లోకా: సమస్తా సుఖినో భవన్తు**

ఆహ్వానించువారు.


**శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం**

తుర్కయాంజాల్ 'X' రోడ్.

భక్తి

## స్వర్ణ నారసింహుని
# తొలి బ్రహ్మోత్సవం

హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్మితమై, కిందటి ఏడాది హైదరాబాద్‌లో ప్రారంభమైన స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి స్వర్ణ దేవాలయం వార్షికోత్సవాలు శుక్రవారం మొదలయ్యాయి. స్వర్ణ దేవాలయంలోని స్వామి వారికి అయిదురోజుల వార్షిక బ్రహ్మోత్సవాలతో పాటు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి మూడు రోజుల చతుర్దశ మహోత్సవాలను కూడా నిర్వహిస్తున్నారు. ఈ



ఉత్సవాల్లో భాగంగా హోమాలు, పల్లకి సేవలు, కల్యాణోత్సవం, నామ సంకీర్తన, భాగవతోపదేశం ఉంటాయి. సాంస్కృతిక కార్యక్రమాలనూ, ఆధ్యాత్మిక ప్రవచనాలనూ కూడా ఏర్పాటు చేశారు.

మే 17 నుంచి 19 వరకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి చతుర్దశ మహోత్సవాలు

**ఎక్కడ?:** హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లో

**ఇదీ విశిష్టత:** రాతిపై నిలిచిన ఆకృతిలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి స్వయంభువుగా ఇక్కడ వెలిశాడని పెద్దలు చెబుతారు. ఆలయంలో స్వామి వారి మూల విరాట్టు సుమారు 1300 ఏళ్ళ కిందటిదని భావిస్తున్నారు. కాగా, 400 ఏళ్ళ నుంచీ ఇక్కడ స్వామి భక్తులతో పూజలందుకుంటున్నారు. పంతొమ్మిదివందల తొంభై మూడు నుంచి దేవాదాయ శాఖ పరిధిలో, రెండువేల రెండు నుంచి యాదగిరిగుట్ట ఆలయ యాజమాన్యంలో ఉన్న ఈ ఆలయ పరిరక్షణ బాధ్యతలను హరేకృష్ణ మూవ్‌మెంట్ స్వీకరించింది. పురాతన ఆలయాన్ని రూ. పదిహేను కోట్ల రూపాయలతో పునరుద్ధరించి, స్వర్ణ దేవాలయంగా తీర్చిదిద్దింది.

## భక్తితో సమర్పించేదే
# భగవంతుడికి భోజనం

**పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి
తదహం భక్త్యుపహృతం అశ్నామి ప్రయతాత్మనః**

"పత్రం కానీ, పుష్పం కానీ, ఫలమునుగానీ, జలమునుగానీ.. ఎవరైతే నాకు భక్తితో సమర్పిస్తారో వాటిని నేను ఆరగిస్తాను" అన్నాడు భగవంతుడు. భగవంతునికి మనం భక్తితో ఇచ్చేదే భోజనం. నిజానికి పత్రమైనా, పుష్పమైనా, ఫలమైనా, జలమైనా.. అన్నీ ఆయన ప్రకృతిద్వారా మనకి ప్రసాదించినవే కదా! ఆయన వస్తువులను ఆయనకే భోజ్య పదార్థ రూపంలో మనం ఇవ్వడమేమిటి? ఆయన స్వీకరించడం ఏమిటి? మనల్ని కృతార్థులను చేయడమేంటి? అంటే.. అది ఒక దివ్యమైన అనుభూతి అంతే. పైన పేర్కొనబడిన ఆకులు, పువ్వులు, పండ్లు, నీరు సర్వసామాన్యంగా సంవత్సరం పొడవునా లభించేవే. ఆయన ఇచ్చినవాటిని ఆయనకే సమర్పించడం అంటే మన కర్మ ఫలాన్ని త్యాగం చేయడమే.

భగవంతుడికి మనం సమర్పించేవాటిలో పత్రం (ఆకు) మనసుకు ప్రతీక. ఆకులాగే మనసు అల్లల్లాడుతూ ఉంటుంది. అటువంటి చపలమైన మనసుని స్థిరుడైన దేవునికి అర్పించడమే పత్రసమర్పణలో అంతరార్థం. భార రహితమైన ఆకుతో.. అతిసూక్ష్మంగా కనపడే తులసిదళంతో.. రుక్మిణి సాక్షాత్తు శ్రీకృష్ణ రూపంలోని భగవంతుడిని తూచలేదా. 'భక్తి భావ భారము' అనంతమని విశదపడలేదా. నీ 'ఆర్తియే' భగవంతుడి ఆకలిని తీర్చగలదు. ప్రేమ తత్వరూప భక్తుడికి 'ఇవ్వడమే' తెలుస్తుంది. ఏ విధమైన ఫలితాన్నీ ఆశించకుండా (ఫలాపేక్ష రహితం) ఉండడమే భగవత్ తత్వం. సమర్పించడంలో భక్తి శాతము అధికమై ఉండాలి. భక్తుని 'ముద్ర' అతని సౌశీల్యతయే కదా. 'అలా సమర్పించబడిన దానిని నేను ప్రేమతో స్వీకరించి ఆరగిస్తాను' అన్నాడు గీతాచార్యుడు. ధనమున్న వ్యక్తి ఆర్భాటంగా చేసిన భోజన పదార్థాలని భగవంతుడు స్వీకరించడు.



అట్టహాసంగా ఆహ్వానించిన దుర్యోధనుని ఆహ్వానాన్ని శ్రీకృష్ణుడు మన్నించక సామాన్యుడైన విదురుని ఇంటికి వెళ్లి అతడు భక్తి ఆవేశంలో తబ్బిబ్బై పరధ్యానంగా ఇచ్చిన అరటి తొక్కలను ఆప్యాయంగా ఆనందంగా తృప్తిగా స్వీకరించలేదా? సుధాముని వద్ద అటుకులను లాక్కొని మరీ స్వీకరించలేదా? ద్రౌపది సమర్పించిన ఆకుకి అంటిన అన్నం మెతుకును ఆస్వాదించి అక్షయ పాత్రను ఇవ్వలేదా? శబరి తన్మయత్వంతో ఇచ్చిన ఎంగిలి ఫలములను తృప్తిగా స్వీకరించలేదా? 'ఇదే నా యావదాస్తి' అంటూ రంతిదేవుడు సమర్పించిన గుక్కెడు జలాన్ని స్వీకరించలేదా? భక్తి భావంతో భగవంతుడిని కట్టివేయగలంగానీ.. రత్నరాశులతో కాదని దీని అర్థం.

దేవుడు మన తృప్తి కోసం భుజిస్తున్నాడుగానీ ఆయనకు ఆకలి ఉంటుందా. భగవంతుడు 'దృష్ట్యా తృప్యతి' అన్నది మనమెరిగినదే. మనం సమర్పించినదానిని ఆ స్వామి అలా చూపులతోనే స్వీకరించి ఆఘ్రాణిస్తాడు. దానిని తన ప్రసాదంగా మారుస్తాడు. విద్యార్థి పద్య భాగాన్ని కంఠస్థం చేసిన తరువాత కూడా ఆ పాఠం, పాఠ్యాంశములో ఏ విధంగా మార్పు ఉండదో అదే విధంగా మనం సమర్పించిన భోజ్య పదార్థాలనైనా భగవంతుడు స్వీకరించాక పరిమాణంలో ఎలాంటి మార్పులూ ఉండవు. పైగా అది ప్రసాదంగా పరమోత్కృష్టంగా పరిణతి చెంది భక్తులకు కృతార్థత చేకూరుస్తుంది.



# దైవానుగ్రహం పొందాలంటే...

**అత్యంత శుభప్రద మాసమైన రమజాన్‌కు అనేక విశిష్టతలు ఉన్నాయి. పవిత్ర అంతిమ దివ్య ఖుర్ఆన్, జకాత్ దానాలు అవతరించినదీ, రోజా వ్రతాన్ని ముస్లింలకు విధిగా నిర్ణయించినదీ, వెయ్యి మాసాల కన్నా విలువైన రాత్రి లైలతుల్ ఖద్ర్‌ను కలిగి ఉన్నదీ, ఫిత్రా ఆదేశాలు అమలులోకి వచ్చినదీ, తరావీహ్ నమాజులు ఆచరించేదీ ఈ నెలలోనే. పవిత్రమైన ఈ మాసంలో ఎవరు ధర్మనిష్ఠతో, ఆత్మ పరిశీలనతో, పరలోక ప్రతిఫలాపేక్షతో రమజాన్ రోజాలు పాటిస్తారో, వారు గతంలో చేసిన పాపాలను అల్లాహ్ మన్నిస్తాడు.**

### సహనం, నిగ్రహం పాటించాలి

రమజాన్ మాసం సహనాన్నీ, నిగ్రహాన్నీ పాటించవలసిన నెల. సహనానికి ప్రతిఫలం స్వర్గం. సమాజంలోని ఉపేక్షితుల పట్ల, బాధితుల పట్ల సానుభూతిని చూపించాలి. ఆరాధనలు, ఉపవాసాలు, గ్రంథ పారాయణలు మనిషి ఆంతర్యంలో పరివర్తన తెస్తాయి. మనిషి ఆలోచించే తీరు మారుతుంది. ఉన్నత ప్రమాణాలు అలవడతాయి. ఫలితంగా మనిషి ప్రవర్తనలో నైతికత, మంచితనం, ప్రశాంతత, నిష్ఠ, సదాచారం చోటు చేసుకుంటాయి. మానవాళి సర్వతోముఖాభివృద్ధికి, ఆధ్యాత్మికతకూ రమజాన్ మాసం దారి చూపిస్తుంది.

### ఖుర్ఆన్ అవతరణ

విశ్వప్రభువు సందేశమైన దివ్య ఖుర్ఆన్‌ను మానవాళికి ఈ మాసం అందించింది. ఖుర్ఆన్ అవతరణ సాధారణ విషయం కాదు. అజ్ఞానాంధకారంలో మగ్గుతున్న ఆనాటి అరబ్బులను విజ్ఞాన పథంలోకి మార్చి, వారిని విద్యాపోషకులుగా, క్రమశిక్షణ దురంధరులుగా, సంస్కారవంతులుగా చేసింది. బాధితుల కోసం, అణగారిన వారికోసం పోరాడేలా మనుషుల్ని తీర్చిదిద్దింది. అవసరార్థుల కోసం ప్రేరణాత్మకమైన, విప్లవాత్మకమైన జీవన విధానాన్నీ, నిరాడంబరమైన నైతిక జీవితాన్నీ ప్రపంచానికి అందించింది.

'సదఖా' అంటే దాన ధర్మాలు: "విశ్వసించిన ప్రజలారా! మీరు సంపాదించిన ధనంలో, మేము మీకొరకు నేల నుండి ఉత్పత్తి చేసిన దానిలో మేలైన భాగాన్ని దైవమార్గంలో ఖర్చు పెట్టండి. (పవిత్ర అంతిమ దివ్య ఖుర్ఆన్ 2.:267)

"అల్లాహ్ ప్రజలపై సదఖాను విధించాడు. అది ధనికుల నుంచి వసూలు చేసి, నిరుపేదలకు తిరిగి అందజేయడం జరుగుతుంది" అని అంతిమ దైవప్రవక్త ప్రబోధించారు.

### తరావీహ్ నమాజ్:

రమజాన్ నెలలో తరావీహ్ నమాజ్ పుణ్యం రీత్యా ఎంతో ఘనమైనది. దాన్ని నెరవేర్చాల్సిందిగా హదీసుల్లో తాఖీదు చేయడం జరిగింది. అప్పట్లో అది కేవలం నఫిల్ నమాజు మాత్రమే. దాన్నే 'రమజాన్ నమాజు'గా పేర్కొన్నారు. తరువాత కాలంలో అది 'తరావీహ్ నమాజు'గా నామాంతరం చెందింది. 'తరావీహ్' అనేది 'తర్వీహా' అనే పదానికి బహువచనం. దానికి 'విశ్రాంతి', 'విరామం' అని అర్థం. మహా ప్రవక్త అనుచరులు ఆయన సంప్రదాయానుసారం చాలాసేపు నిలబడి నమాజు చేసేవారు. నాలుగు రకాతులు చేశాక, కాసేపు విశ్రాంతి తీసుకొనేవారు.

### లైలతుల్ ఖద్ర్:

'లైలతుల్ ఖద్ర్' అంటే 'సౌభాగ్యాల, దౌర్భాగ్యాల నిర్ణయం జరిగే రాత్రి' లేదా 'అదృష్టాలను మెరుగుపరిచే లేదా వాటిని చెరిపివేసే రాత్రి' అని అర్థం. రమజాన్ చివరి పది రాత్రులలోని బేసి రాత్రులు 21, 23, 25, 27, 29 రాత్రులను 'లలైతుల్ ఖద్ర్'గా పాటిస్తారు.

### ఏతెకాఫ్:

రమజాన్ మాసంలోని చివరి పదిరోజులు ఒక నిర్ణీత సమయంలో దైనందిన కార్యక్రమాలన్నిటికీ దూరమై, ఉపవాసంతో మస్జిద్‌లోనే ఉండి, తన హృదయాన్నీ, ఆత్మనూ కలిపి ఏకాగ్రతలో మునిగిపోవడమే 'ఏతెకాఫ్'. దైవ ప్రవక్త ఈ మాసంలోని చివరి పదిరోజులూ ఏతెకాఫ్ చేసేవారు.



### 'తఖ్వా' (దైవభీతి) అంటే ఏమిటి?

పవిత్ర రమజాన్ మాసం వచ్చిందంటే విశ్వాసి హృదయం నిష్ఠతో, తఖ్వా (దైవభక్తి)తో నిండిపోతుంది. దైవ ప్రవక్త తన ఛాతీ వైపు చూపుతూ మూడుసార్లు "అత్తక్వా హాహునా" అని అన్నారు. అంటే అది హృదయంలో ఉంటుందని అర్థం.

ఫ మహమ్మద్ వహీదుద్దీన్

**ఉపవాస విధి:** ఉపవాసాన్ని అరబ్ భాషలో 'సౌమ్' అంటారు. 'ఆగిపోవడం', 'నియంత్రించుకోవడం' అని ఆ పదానికి అర్థం. ఈ నెలలో ఆహార పదార్థాలకు కొంచెం దూరంగా ఉండడమే కాదు, తమను తాము చెడు నుంచీ దూరంగా ఉంచుకోవాలి.

**సహరీ అంటే...:** రాత్రి నలుపురేఖల నుంచి ఉషోదయపు ధవళ రేఖలు ప్రస్ఫుటం అయ్యే వరకూ ఏదైనా తినవచ్చు, తాగవచ్చు. తరువాత వీటన్నిటినీ త్యజించి, చీకటి పడే వరకూ ఉపవాసాన్ని కొనసాగించి, పూర్తి చేయాలి. ఆ ఉపవాస ప్రారంభ సమయాన్ని 'సహరీ' అంటారు.

**ఇఫ్తార్ అంటే...:** సూర్యుడు అస్తమించిన తరువాత ఉపవాసాన్ని విరమించడాన్ని 'ఇఫ్తార్' అంటారు. సూర్యుడు అస్తమించినట్టు తెలిస్తే, ఉపవాసాన్ని వెంటనే విరమించాలి. అనవసరంగా ఆలస్యం చెయ్యడం ధర్మ సమ్మతం కాదు.

**ఫిత్రా... నిరుపేదల హక్కు:** ఫిత్రా దానం పేదల పాలిట పెన్నిధి. వారు పండగ పూట పస్తులు ఉండకుండా, అందరితో పాటు వారు కూడా సంతోషంగా గడపడం కోసం దైవం దీన్ని విధిగా చేశాడు. ఫిత్రా దానం వల్ల మూడు ప్రయోజనాలు కలుగుతాయి. మొదటిది విశ్వాసి ఫిత్రా చెల్లించి, తన ఆనందాన్ని ప్రటిస్తూ, అల్లాహకు కృతజ్ఞతలు తెలుపుకొంటాడు. రెండవది: ఉపవాస స్థితిలో జరిగిన పొరపాట్లు ఫిత్రా చెల్లించడం వల్ల దూరం అవుతాయి. మూడవది: ఇది నిరుపేదల ఇళ్ళలో సంతోషాన్నీ, ఆనందాన్నీ నింపుతుంది. వారు సంతోషంగా పండగ జరుపుకోవడానికి ఉపయోగపడుతుంది.

**అసమానతలను తొలగించే సాధనం జకాత్:** 'జకాత్ అనే' మాట 'జక' నుంచి వచ్చింది. 'జక' అంటే 'పెరగడం', 'ఎదగడం', 'వృద్ధి చెందడం', 'వ్యాపించడం' అనే అర్థాలు ఉన్నాయి. ఇస్లాంలోని అయిదు మూల స్తంభాలలో జకాత్ ఒకటి. 'జకాత్' అంటే ప్రతి ధనవంతుడు తన ధనంలోంచి కొంత భాగాన్ని అవసరమైన వారికి ఇవ్వడం. నిర్ణీత సమయంలో, నిర్ణీత మొత్తంలోంచి, నిర్ణీత ప్రజలకు ఇచ్చే ధనమే జకాత్.

# క్షమించమని కోరదాం!

**యేసు ప్రతిపాదించిన, బోధించిన క్షమ, ప్రేమ సిద్ధాంతం 'సూక్ష్మ స్థాయిలో వ్యక్తిని, అతని ద్వారా మరో వ్యక్తిని!' అన్న అత్యంత ఆచరణాత్మక విధానంలో క్షేత్ర స్థాయి నుండే ఉద్యమంగా నిర్మితమయింది. అది మొత్తం సమాజమంతా వ్యాపించాలన్నదే యేసు ప్రభువు ఆత్మీయ వ్యూహం.**

చాలాసార్లు అవిశ్వాసమే పాపం చెయ్యడానికి మూలకారణమవుతుంది. యూదా ఇస్కరియోతు అనే శిష్యుడు యేసుప్రభువును ముప్పై వెండి నాణేలకు అమ్మేయడానికి కారణం, మూడున్నరేళ్లు ఆయనతో కలిసి జీవించినా ప్రభువుపట్ల, ఆయన బోధలపట్ల అతనికి విశ్వాసం కలుగకపోవడమే! అందుకే అతను ప్రభువుకు ద్రోహం ఒడిగట్టి, పాపం చేశాడు. యేసుక్రీస్తుకు ఉన్న ప్రజాదరణ, జనాకర్షణ శక్తి సాయంతో రోమా సామ్రాజ్యాన్ని ఎలా కూలదోయాలన్న దురాశే తప్ప ... పగ, ప్రతీకారం, హింసావాదంతో నిండిన లోకాన్ని ప్రేమ, క్షమాపణతో నింపి ఒక దైవరాజ్యాన్ని సృష్టించాలన్న సదాశయంతో సాగుతున్న యేసుప్రభువు ఆత్మీయోద్యమ సన్నాహాలు, ప్రయాస అంత సన్నిహితంగా ఉన్నా యూదా బుర్రకు ఎక్కలేదు. రోమా సామ్రాజ్యాన్ని కూలదోస్తే మొత్తం సమాజం మారిపోతుందా? ప్రజలంతా శాంతితో నిండిపోతారా? అంతకన్నా దుర్మార్గమైన, దౌర్జన్యపూరితమైన మరో సామ్రాజ్యం వస్తుంది. కాని ప్రజల ఇక్కట్లు మాత్రం తీరవు, వారి పరిస్థితులు మారవు కదా? 'తిరుగుబాటుతో, దురాక్రమణతో, దౌర్జన్యంతో, హింసాత్మకతతో, అధికారంతో, ఆయుధాలతో సామ్రాజ్యాల్ని నిర్మించాలి కానీ, క్షమాపణ, ప్రేమతో నిర్మించడమేమిటి? అవి బలహీనుల లక్షణాలు కదా? ఇంతేనా ఇతనికి తెలిసింది?' అనుకున్నాడు యూదా. యేసు చెడ్డవాడని అతను ఎప్పుడూ అనుకోలేదు. కాకపోతే ఆయన బలహీనుడు, ఆయనవి రోమా మహా సామ్రాజ్యం ముందు దూదిలాగా తేలిపోయే సిద్ధాంతాలనుకున్నాడు. యేసు వల్ల ఇక లాభం లేదనుకొని ఆయన్ని అమ్మేశాడు. పైగా రోమా పాలకులు, యూదు మత నాయకులు కుమ్మక్కై యేసుకు మరణ శిక్ష విధిస్తారని కూడా అతడు అనుకోలేదు. ఎందుకంటే యూదు లేఖనాలు బాగా ఎరిగిన మేధావిగా... మరణశిక్షకు తగిన నేరమేదీ యేసు ప్రభువు ఏమీ చెయ్యలేదని యూదాకు బాగా తెలుసు. కాని ఆయనకు మరణ శిక్ష విధించి అత్యంత క్రూరంగా శిలువ వేసి అమలు జరుపుతుంటే, కొరడాలతో కొట్టేవారిని, మొహం మీద ఉమ్మేసేవారిని, అన్యాయంగా దుయ్యబట్టేవారిని అంతకన్నా దౌర్జన్యపూరితంగా ఎదురాడి దూషించడం ఎంత సులభమో, 'వారిని క్షమించ'మంటూ దేవుణ్ణి ప్రార్థించడం ఎంత కష్టమో కొద్ది గంటల్లోనే అతనికి అర్థం అయింది!! తాను



చేసిన దానికి చింతిస్తూ వెంటనే యూదు అధికారుల వద్దకు పరుగెత్తుకెళ్లి, నేను నిరపరాధి రక్తాన్ని చిందించానంటూ, ఆ ముప్పై నాణేలు వారికి తిరిగి ఇచ్చేసి, ఎంతగా ప్రాధేయపడినా లాభం లేకపోయింది. అప్పటికే బాగా ఆలస్యమైందని గ్రహించి, తన పాపానికి ప్రాయశ్చిత్తం లేదన్న భావనతో యూదా ఉరివేసుకొని చనిపోయాడు.

ఒకవైపు యేసుప్రభువు ఆత్మసమర్పణ చేసుకొని, సర్వలోక పాప పరిహారార్థం మొదలెట్టిన క్షమా ఉద్యమంలోకి... ఆయనకు కుడివైపున శిలువ వేసిన ఒక గజదొంగ ప్రభువును వేడుకొని, మొదటి సభ్యుడుగా చేరిపోయి, పరలోక ప్రవేశార్హతను పొందాడు. ప్రభువుకు అత్యంత సన్నిహితుడు, ఆయన శిష్యుడు అయినా, పశ్చాత్తాపం పొంది ఆ ఉద్యమంలో చేరే అవకాశం ఉన్నా దాన్ని వాడుకోలేకపోయిన అభాగ్యుడయ్యాడు యూదా. పశ్చాత్తాపంతో మళ్ళీ యూదుల వద్దకు పరుగెత్తే బదులు శిలువలో ఉన్న యేసు వద్దకు పరుగెత్తుకొని వచ్చి ఉంటే యూదాకు కూడా క్షమాపణ, పరలోక భాగ్యం తప్పక దొరికేవి కదా!!

మరో శిష్యుడైన పేతురు ఈ విషయంలోనే యూదా కన్నా తెలివైవాడు, ఆత్మీయ పరిజ్ఞానం కలవాడినని నిరూపించుకున్నాడు. యేసు ఎవరో తాను ఎరుగనంటూ ఆ రాత్రి కోడి కూయక ముందు ముమ్మారు బొంకిన పేతురు... ప్రభువు చూసిన ఒక్క చూపుతో తన పాపాన్ని తెలుసుకొని, సంతాపపడి, బయటికి వెళ్లి విలపిస్తూ ఏడ్చాడు (లూకా 22:62) తప్పు చేశానని యూదా బాధపడ్డాడు. తాను పాపం చేశానని పేతురు పశ్చాత్తాపంతో ఏడ్చాడు. అదే వారిద్దరికీ తేడా. క్షమాపణకు అదే అర్హత! గొప్ప మేధావి అయినా యూదాకు యేసు బోధల ఆంతర్యం, ప్రభువు హృదయం అర్థం కాలేదు. కాని పామరుడైనా యేసు హృదయాన్ని అర్థం చేసుకున్న పేతురు ప్రభువు సామ్రాజ్యంలో భాగం అయ్యాడు. యేసు హృదయం అర్థం కాకపోతే ఆయన ఉద్యమంలో భాగం కాలేము.. ఆయన ఉద్యమంలో భాగం కాకుండా విశ్వాసులం అసలే కాలేము.

**ఒకవైపు యేసుప్రభువు ఆత్మసమర్పణ చేసుకొని, సర్వలోక పాప పరిహారార్థం మొదలెట్టిన క్షమా ఉద్యమంలోకి... ఆయనకు కుడివైపున శిలువ వేసిన ఒక గజదొంగ ప్రభువును వేడుకొని, మొదటి సభ్యుడుగా చేరిపోయి, పరలోక ప్రవేశార్హతను పొందాడు. ప్రభువుకు అత్యంత సన్నిహితుడు, ఆయన శిష్యుడు అయినా, పశ్చాత్తాపం పొంది ఆ ఉద్యమంలో చేరే అవకాశం ఉన్నా దాన్ని వాడుకోలేకపోయిన అభాగ్యుడయ్యాడు యూదా. పశ్చాత్తాపంతో మళ్ళీ యూదుల వద్దకు పరుగెత్తే బదులు శిలువలో ఉన్న యేసు వద్దకు పరుగెత్తుకొని వచ్చి ఉంటే యూదాకు కూడా క్షమాపణ, పరలోక భాగ్యం తప్పక దొరికేవి కదా!!**

## సీఎం రేవంత్‌ను కలిసిన టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ నాయకులు

**హైదరాబాద్, (వెలుతురు న్యూస్):**
దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని అందించడాన్ని హర్షిస్తూ బుధవారం గల్ఫ్ సంఘాల పక్షాన టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ నాయకులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు



తెలిపారు. కలిసిన వారిలో టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ చైర్మన్ వినోద్‌కుమార్, ఈరవత్రి అనిల్, తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్‌కు యాదయ్య కుటుంబసభ్యుల కృతజ్ఞతలు

**హైదరాబాద్, (వెలుతురు న్యూస్):**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో బుధవారం అచ్చంపేట నియోజకవర్గం కొండారెడ్డిపల్లెకు చెందిన జవాన్ యాదయ్య కుటుంబసభ్యులు కలిశారు. గతంలో దుండ గుల కాల్పుల్లో మరణించిన జవాన్ యాదయ్య భార్య సుమతమ్మకు



ఇటీవల ఉద్యోగంతో పాటు కుటుంబానికి ఐదెకరాల భూమిని కేటాయించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని జవాన్ యాదయ్య కుటుంబసభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## తాగునీటి అవసరాలు, నిర్వహణపై ప్రత్యేకాధికారులు


### ఉమ్మడి పది జిల్లాలకు నియమిస్తూ ఆదేశాలు

**హైదరాబాద్, (వెలుతురు న్యూస్):**
వాటర్ మేనేజ్‌మెంట్, నిర్వహణపై ఉమ్మడి పది జిల్లాలకు 10 మంది ఐఏఎస్ అధికారులను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. ఆదిలాబాద్ నిర్మల్ – ప్రశాంత్ జీవన్ పాటిల్, కొమరం భీం, ఆసిఫాబాద్, మంచిర్యాల్‌కు కృష్ణ ఆదిత్య, కరీంనగర్, జగిత్యాల్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లకు ఆర్.వి.కర్ణన్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేటలకు అనిత రామచంద్రన్, నిజామాబాద్, కామారెడ్డిలకు శరత్, రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరిలకు విజయేంద్ర, మహబూబ్‌నగర్, నారాయణపేట్, వనపర్తి, జోగులాంబ, గద్వాల్, నాగర్ కర్నూల్‌లకు శృతి ఓజ, వరంగల్, హనుమకొండ, జనగామ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్‌లకు గోపి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేటలకు భారతి కొలిగేరి, ఖమ్మం భద్రాద్రి, కొత్తగూడెంలకు సురేంద్ర మోహన్‌లను నియమితులయ్యారు. ఈ రెండు నెలలపాటు అధికారులు ఎవరూ సెలవులు పెట్టకూడదని ఆదేశాల్లో పేర్కొంది. జిల్లాల వారీగా తాగునీటి సమస్యలు రాకుండా నిర్వహణ బాధ్యతలు అప్పగించింది.

## ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేలా కృషి

### ఎలక్షన్ కమిషనర్ పలు కీలక చర్యలు

**హైదరాబాద్,ఏప్రిల్3(వెలుతురు న్యూస్):** తెలంగాణలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఎలక్షన్ కమిషనర్ పలు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పెట్రోలియం సంస్థలు, రైల్వేతో ఒప్పందం కుదుర్చుకున్నారు. బీఆర్కే భవన్‌లో ఓటర్ అవేర్‌నెస్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. రైల్వే పెట్రోలియం సంస్థల్లో ఓటర్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైల్వే, పెట్రోలియం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. మరోవైపు.. ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా నిఘా విస్తృతం చేస్తామన్నారు సీఈఓ వికాస్ రాజ్. నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం తరలింపు, నిల్వలపై నిఘా పెంచాలని ఆర్డర్స్ పాస్ చేశారు. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఎస్పీలతో ఆయన గతంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైల్వేతో పాటు పెట్రోలియం సంస్థల్లో ఓటరు అవగాహన కార్యక్రమం చేపడుతున్నట్లు ఈసీ అధికారులు తెలిపారు.



## వేర్వేరు ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు

### ఆయిల్ గోదాంలో పెద్ద ఎత్తున మంటలు

### రంగంలోకి దిగిన అగ్నిమాపకశాఖ

**హైదరాబాద్,ఏప్రిల్3(వెలుతురు న్యూస్):**
హైదరాబాద్‌లో బుధవారం తెల్లవారుజామున రెండు ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఒకటి ఆయిల్ గోదాంలో కాగా.. మరొకటి ప్లాస్టిక్ పరిశ్రమలో జరిగింది. మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్ పరిధిలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఆయిల్ గోదాంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. సంఘటన స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకుని మంటలు ఆర్పేందుకు యత్నిస్తోంది. మంటలు అంటుకున్న వెంటనే ఆయిల్ గోదాం నుంచి పెద్ద ఎత్తున శబ్దం రావడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. కాటేదాన్‌లో ఇటీవలి కాలంలో అగ్ని ప్రమాదాలు సర్వసాధారణంగా మారిపోయాయి. ఇవాళ మరో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సాయిబాబా నగర్‌లోని విమల్ ఎలాస్టిక్ పరిశ్రమలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలకు తోడు నల్లటి పొగ పరిసర ప్రాంతమంతా దట్టంగా వ్యాపించింది. హుటాహుటిన ఘటన స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుంది. రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేసింది. ఎలాంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల మాదిరిగా పరిశ్రమలు వెలిశాయి.

# కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల టామ్ అండ్ జెర్రీ గేమ్

### మండిపడ్డ బిజెపి ఎంపి లక్ష్మణ్

### ఫోన్ ట్యాపింగ్ సిబిఐకి అప్పగించాలని డిమాండ్

**హైదరాబాద్,ఏప్రిల్3(వెలుతురు న్యూస్):**
కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు టామ్ అండ్ జర్రీలా నాటకీయంగా కొట్లాడుతున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రధాని నరేంద్రమోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఈ విధంగా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. నరేంద్రమోదీ 10 ఏండ్ల పాలన అభివృద్ధిపై చర్చ లేకుండా కుట్రలు చేస్తున్నారన్నారు. కాళేశ్వరం, ధరణి, ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ లాంటి పతాక శీర్షికలో వచ్చేలా రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. 2014 నుంచి 2023 వరకు ప్రైవేట్ వ్యక్తులు, రాజకీయ నాయకులు ఫోన్స్ ట్యాప్ చేయడం రిటైర్ పోలీస్ అధికారి చేసినవన్నారు. దేశ భద్రత, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అంశం ఇది అని పేర్కొన్నారు. 2018, 2019 జరిగిన ఎన్నికలు దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఎన్నికల సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బయటకు వస్తున్నాయన్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పెను దుమారాన్నే రేపుతోంది. దీనిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య ఇప్పటికే మాటల తూటాలు పేలుతున్నాయి. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం కంటే ఈ కేసు దర్యాప్తు సీబీఐకి అప్పగిస్తే మంచిదని బిజెపి సూచిస్తోంది. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో మాట్లాడిన ఎంపీ లక్ష్మణ్...' ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా గత ఎన్నికల్లోనే కాకుండా అంతకు ముందు జరిగిన ఉపఎన్నికల్లో కూడా ట్యాపింగ్ జరిగినట్టు వార్తలు వస్తున్నాయి. అన్నింటిపై సమగ్ర దర్యాప్తు చేయకుండా కావాల్సిన వాళ్లను తప్పించడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. నిందితుల అందరిపై ఒకే విధంగా దృష్టి పెట్టడం లేదు. అందుకే ఈ కేసును సీబీఐకి అప్పగించాలని మేం రెడ్డికి ఈ కేసుపై చిత్త శుద్ధి ఉంటే సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ చాలా ఆరోపణలు చేసిందని దేనిపై కూడా ఇంత వరకు చర్యలు



కోరుతున్నాం. టామ్ అండ్ జెర్రీ మాదిరిగా కొట్టకుంటున్న కాంగ్రెస్, బీఆర్ఎస్‌ ÷ట్‌పై ప్రజలకు నమ్మకం లేదన్నారు. రేవంత్ తీసుకున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పుడు కూడా ఎన్నికల కోసం ఇరుపార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని ఆరోపించారు.

# పెన్షన్ల పంపిణీలో రాజకీయ రగడ

### పరస్పర విమర్శలతో వేడెక్కిన ఎపి రాజకీయం

### వలంటీర్లతో పంపిణీకి నిరకారించిన హైకోర్టు

### పెన్షనర్ల ప్రజాప్రయోజన వ్యాజ్యం కొట్టివేత

**అమరావతి,ఏప్రిల్3(వెలుతురు న్యూస్):**
ఏపీలో వాలంటీర్లతో పెన్షన్ పంపిణీ చేయించే విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులపై రాష్ట్రంలో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. అదే సమయంలో వాలంటీర్లతో పెన్షన్ల పంపిణీ వీలుకాకపోవడంతో పింఛన్ దారుల ఇబ్బందులు దారుణంగా ఉన్నాయి. మరోవైపు ఈసీ ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు.. దాన్ని కొట్టేసింది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో అధికార వైసీపీకి అనుకూలంగా ఉన్న వాలంటీర్లతో పెన్షన్లు పంపిణీ చేయించకుండా సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంస్థ చేసిన విజ్ఞప్తిపై హైకోర్టు గతంలో ఈసీకి ఆదేశాలు ఇచ్చింది. వీటి ఆధారంగా ఈసీ కూడా వాలంటీర్లను పెన్షన్ల పంపిణీకి వాడొద్దని ఆదేశాలు ఇచ్చింది. వీటిని సవాల్ చేస్తూ హైకోర్టులో పలువురు పెన్షనర్లు ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. పిల్ ను కొట్టేసింది. ఇలా ఎన్నికలకు ముందుకు ఏపీ సర్కారుకు హైకోర్టులో ఊహించని షాక్ తగలింది. ఏపీలో వలంటీర్ల ద్వారా పెన్షన్లు పంపిణీని నిలువరిస్తూ ఎన్నికల సంఘం జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన పిల్‌ను హైకోర్టు కొట్టివేసింది. వలంటీర్లు వ్యవస్థ లేని ఇతర రాష్ట్రాల్లో కూడా పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు కదా అని వ్యాఖ్యానించారు. వలంటీర్లపై వచ్చిన ఫిర్యాదులు పరిగణలోకి తీసుకొని ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకొంది. ఈసీఐ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాల వద్దకు వెళ్ళలేని వారికి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్లు ఇంటి వద్దకు వెళ్ళి అందజేయాలని ద్వారా లబ్దిదారులకు ఎటువంటి పథకాలు, పింఛన్, నగదు పంపిణీ చేయకూడదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని





ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చింది. సజావుగా పెన్షన్ల పంపిణీకి ఈసీఐ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్న నేపథ్యంలో పిల్‌ను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. వలంటీర్లతో సామాజిక పింఛన్లు పంపిణీ చేయించొద్దని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికల విధుల నుంచి వలంటీర్లను దూరంగా ఉంచాలని మరోసారి స్పష్టం చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాలను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా ఇటీవల ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్లను పెన్షన్ పంపిణీ కార్యక్రమం నుంచి దూరం పెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించినట్లు వెల్లడించారు. వలంటీర్ల కేంద్ర ఎన్నికల సంఘం సీఈవోకు పంపిన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఎన్నికల కోడ్ ముగిసే వరకు వలంటీర్లకు ఇచ్చిన ట్యాబ్, మొబైల్‌తో పాటు ఇతర ఉపకరణాలు కలెక్టర్ల వద్ద డిపాజిట్ చేయించాలని ఈసీ ఆదేశించినట్లు మీనా తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం కొనసాగిస్తున్న పథకాలను, నగదు పంపి ణీ పథకాలను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా, ప్రత్యేకించి ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా అమలు చేయాలని ఈసీ సూచించినట్లు ముఖేశ్ కుమార్ మీనా వెల్లడించారు. దీనిపై వైసీపీ ప్రభుత్వం కోర్టును ఆశ్రయించింది. కోర్టు కూడా ఈసీఐ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్న నేపథ్యంలో పిల్‌ను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది.

# పెన్షన్ల పంపిణీకి రంగం సిద్ధం

### సచివాలయాల వద్దకు భారీగా పెన్షనర్ల రాక

### సౌకర్యాలు లేక మండుటెండల్లో అవస్థలు

### బ్యాంకుల్లో డబ్బులు జమకాలేదంటూ సిబ్బంది వివరణ

**అమరావతి,ఏప్రిల్3(వెలుతురు న్యూస్):**
రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం గ్రామ, వార్డు సచివాలయాల్లో పెన్షన్లను పంపిణీ చేయాలని సర్కార్ నిర్ణయించడంతో ఉదయం నుంచే వృద్ధులు, వితంతువులు సచివాలయాలకు చేరుకున్నారు. అయితే అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, వికలాంగులకు ఇంటి వద్ద పెన్షన్ పంపిణీ చేయాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ నిబంధనలకు వైసీపీ తూట్లు పొడిచేందుకు యత్నిస్తోంది. కదల్లేని స్థితిలో ఉన్న వృద్ధులను మంచాలపై పడుకోబెట్టి సచివాలయాల వద్దకు వైసీపీ శ్రేణులు మోసుకెళ్తున్న దృశ్యాలు పలు ఛానళ్లలో ప్రసారం అయ్యాయి. దీనిని తెలుగుదేశం పార్టీసీరియస్‌గా తీసుకుంది. కదల్లేని వాళ్లకు ఇళ్ల వద్దే పెన్షన్ ఇవ్వాలనే నిబంధనలున్నా.. వైసీపీ నేతలు కావాలనే పబ్లిసిటీ కోసం వృద్ధులను ఇబ్బందులు పెడుతున్నారని టీడీపీ ఆరోపించింది. వైసీపీ నేతల అకృత్యాలపై ఈసీకి ఫిర్యాదు చేయాలని టీడీపీ నిర్ణయించింది. సోషల్ మీడియాలో టీడీపీ బద్నాం చేయడానికి వైసీపీనే కావాలని ఇలా చేసి.. వాటిని వీడియోలు తీస్తున్నారని ఈసీ దృష్టికి టీడీపీ తీసుకెళ్లనుంది. నేటి నుంచి మొదలు కావాల్సిన పెన్షన్ల పంపిణీ ప్రక్రియ ఆలస్యం కావడంతో వృద్ధులు, వితంతువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెన్షన్ల కోసం ఉదయం నుంచే సచివాలయాలకు పెన్షన్‌దారులు చేరుకున్నారు.

సచివాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. అయితే డబ్బులు రాలేవని, మధ్యాహ్నం నుంచి పెన్షన్ పంపిణీ ప్రక్రియ మొదలవుతుందని సచివాలయం సిబ్బంది చెబుతున్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచే పెన్షన్లను పంపిణీ చేస్తామని ఎందుకు చెప్పారంటూ పెన్షన్‌దారులు మండిపడుతున్నారు. చివరకు పెన్షన్ పంపిణీ లేకపోవడంతో ప్రజలు వెనుతిరిగి వెళ్లిపోతున్నారు. ఈనెల 6వరకు నాలుగు రోజుల పాటు పెన్షన్ పంపిణీ జరుగనుంది. మరోవైపు ఏపీ వ్యాప్తంగా సచివాలయాల వద్ద పింఛనుదారులు పడిగాపులు కాస్తున్నారు. నగదు కోసం బ్యాంకులకు వెళ్లిన సచివాలయాల సిబ్బంది తిరిగి చేరుకోకపోవడంతో లబ్దిదారులకు అవస్థలు తప్పడం లేదు. గ్రామ, వార్డు వాలంటీర్ల ద్వారా నగదు పంపిణీ చేపట్టరాదంటూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలిచ్చిన నేపథ్యంలో సచివాలయాలకు వెళ్లి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. అధికారులు సరిగా సమాచారం ఇవ్వకపోవడం ఉదయమే అక్కడికి చేరుకున్న వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బంది పడ్డారు. మండుటెండలో గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. వారికి నీడ, తాగునీరు వంటి సౌకర్యాలు కూడా ప్రభుత్వం కల్పించలేదు. ప్రభుత్వం నుంచి నిధులు ఇంకా ఖాతాలో జమకాలేదని బ్యాంకు సిబ్బంది చెబుతున్నారు. దీంతో ఈ సాయంత్రానికైనా నిధులు వస్తాయో? లేదో? అనే పరిస్థితి నెలకొంది. మరోవైపు అధికారులు ఉద్దేశపూర్వకంగానే నగదు జమ ఆలస్యం చేస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. సచివాలయాల వద్ద పింఛన్ల పంపిణీ నేపథ్యంలో వైకాపా నేతలు అత్యుత్సాహం ప్రదర్శించారు. అనారోగ్యంతో ఉన్నవారు, దివ్యాంగులకు ఇంటికే వచ్చి పింఛను అందిస్తారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొన్నప్పటికీ అధికార పార్టీ నేతలు రాజకీయ లబ్ధికి యత్నించారు. రోగులు, వృద్ధులను మండుటెండలో మంచాలపై తరలించారు.

# ఎండవేడితో పవన్‌కు తీవ్ర జ్వరం

### తెనాలి పర్యటన రద్దు..

### జ్వరం తగ్గాక షెడ్యూల్ విడుదల

**గుంటూరు,ఏప్రిల్3(వెలుతురు న్యూస్):**
ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం తెనాలి పర్యటించాల్సిన పవన్ పర్యటన రద్దు అయింది.గత మూడు రోజులుగా పవన్ కల్యాణ్ జ్వరంతో బాధపడుతున్నారు. అయినా కొన్ని కార్యక్రమాల్లో పాల్గొనాల్సి వచ్చింది. ఇవాళ జ్వరం తీవ్రత ఎక్కువ కావడంతో హైదరాబాద్ తిరిగి వెళ్లిపోయారు.

ఈ క్రమంలో బుధవారం తెనాలిలో జరగాల్సిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ పర్యటన రద్దు అయ్యింది. సాయంత్రం తెనాలిలో ర్యాలీ, సభల్లో ఆయన పాల్గొనాల్సి ఉంది. మంగళవారం ఇరవై కిలోమీటర్లు ఎండలో పవన్ పాదయాత్ర చేశారు. ఎండ వేడిమికి అస్వస్థతకు గురయ్యారు.

ఇంకా పూర్తిగా జ్వరం తగ్గక పోవడంతో తెనాలి పర్యటనను పవన్ రద్దు చేసుకున్నారు. మళ్లీ తేదీ, సమయం ప్రకటిస్తామని జనసేన నేతలు తెలిపారు. ఏపీలో ఎండలు మండిపోతున్నాయి. అయినా లెక్క చేయకుండా పవన్ వారాహి విజయ భేరి యాత్ర నిర్వహిస్తున్నారు. ఆయన మండుటెండలో ఏకంగా 20 కిలో మీటర్ల పాటు పాదయాత్ర నిర్వహించారు. దీంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. తీవ్ర జ్వరంతో ఇబ్బంది పడుతున్నారు. ఆయనకు విశ్రాంతి అవసరమని వైద్యులు చెప్పడంతో నేటి తెనాలి పర్యటనను పవన్ రద్దు చేసుకున్నారు. జ్వరం తగ్గిన వెంటనే తిరిగి పర్యటన కొనసాగించనున్నారు. నాలుగు రోజుల క్రితమే అంటే పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్న సమయంలోనే పవన్ అస్వస్థతకు గురయ్యారని తెలుస్తోంది. అయినా లెక్కచేయక పర్యటనను కొనసాగించారు. ఇక ప్రస్తుతం ఆయన తీవ్ర జ్వరంతో బాధపడుతుండటంతో వైద్యుల సూచన మేరకు తన పర్యటనను రద్దు చేసుకున్నారు.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com